జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 27 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 50 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత ఋతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

**కోర్టు మొట్టికాయలతో వీసా రద్దు నిర్ణయం వెనక్కి**

వాషింగ్టన్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పు ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్న నిర్ణయంపై ట్రంప్ సర్కారు వెనక్కి

మిగతా1 2లో..

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

**నిపుణుల కమిటీ సూచనలతో అధికారుల నిర్ణయం**

నాగర్ కర్నూలు,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రాన్ని కుదిపేసిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన వారి కోసం గత 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి కోసం

మిగతా 2లో..




# యువత రాజకీయాల్లోకి రావాలి

- అప్పుడే దేశ ప్రగతి ముందుకు సాగుతుంది
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో రాహుల్
- రాహుల్‌కు ఘనంగా స్వాగతం పలికిన సీఎం తదితరులు
- అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన
- రికార్డు స్థాయిలో 20వేల కోట్లతో రైతు రుణమాఫీ
- నిరుద్యోగ యువతకోసం రాజీవ్ యువవికాసం
- పెట్టుబడులను ఆకర్షించేలా కార్యక్రమాలు
- భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో సీఎం రేవంత్




హైదరాబాద్,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): విద్వేష రాజకీయాలకు ప్రేమే మా సమాధానమని రాహుల్ అన్నారు. హిందీలో ఓ స్లోగన్ తీసుకున్నాం.. విద్వేషం అనే బజార్ లో ప్రేమ అనే దుకాణం తెరిచా (నఫ్రత్ కే బజార్ మే.. మే.. మహబత్ కే దుకాన్) అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు– వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు' అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు–రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు. భారత్ సమ్మిట్–2025కు నిన్ననే రావాల్సి ఉండే.. కానీ, కాశ్మీర్ కి వెళ్లాను.. క్షమించండి.. ఈ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు. ఇక, రాజకీయాల్లో కొత్త జనరేషన్ రావాలి.. ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయి.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు అని ఆయన తెలిపారు. ఇక, భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచా.. కన్యాకుమారి నుండి పాదయాత్ర మొదలు పెట్టా.. 10 రోజుల తర్వాత చూస్తే నాతో పాటు నడిచే వారి సంఖ్య పెరిగిపోయింది.. ఈ యాత్రలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. సగం దూరం నడిచేటప్పటికి నేను గతంలో లాగా లేను.. ప్రజలతో ఎలా మాట్లాడాలో.. వారి సమస్యలు ఎలా వినాలో నేర్చుకున్నా.. నేను గతంలో ఎప్పుడూ ప్రజలపై ఉన్న ప్రేమను వ్యక్తపరచలేదు అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

మిగతా 2లో..

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

**తెలంగాణ చరిత్రలో కీలక అభివృద్ధి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు కేంద్ర జలవనరుల శాఖ అనుమతి ఇచ్చిందని.. ఇది తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో లాండ్ మార్క్ డెవలప్‌మెంట్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఏడాదిన్నర కృషి ఫలించిందన్నారు. ఇరిగేషన్ శాఖలో ఇది ముందడుగని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు చాలా కాలంగా గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గోదావరి నదీ జలాలలో 68 టీఎంసీలు.. 8 లక్షల ఎకరాలకు ఉపయోగమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వంలో మేడిగడ్డ కూలిపోయిందని..సీతమ్మ సాగర్ నిలబడుతుందా అని కేంద్రం అడిగిందన్నారు. సీడబ్ల్యూసీకి అన్ని వివరాలు పంపితే అప్పుడు అప్రూవల్ ఇచ్చారని వెల్లడించారు. పోలవరం బ్యాక్ వాటర్ విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోందన్నారు. ముంపు నష్టం.. ప్రొ-టె-క్షన్ వాల్ కోసం కేంద్రం నిధులు ఇవ్వాలని అడిగామని.. అందుకు కేంద్రం కొంత అనుకూలంగా ఉందని తెలిపారు. కృష్ణా జలాల వాటాలో తెలంగాణ రైతులకు బీఆర్ఎస్ ద్రోహం చేసిందని విమర్శించారు.

మిగతా 12లో..

# బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వ్యాఖ్య**

వరంగల్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో

మిగతా 12లో..



## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

ఎదురు కాల్పుల్లో 28మంది మావోల హతం?

ములుగు,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే

మిగతా 12లో..

## మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

భారీగా ఆస్తులు గుర్తించిన ఏసీబీ మర్కూక్ ఎమ్మార్వో కార్యాలయంలోనూ సోదాలు

హైదరాబాద్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): తెలంగాణ ఇరిగేషన్ శాఖ మాజీ ఇఎన్‌సి హరిరాం ఇంటిపై ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హరిరామ్ ఇంటితో పాటు-14చోట్ల ఉదయం 6గంటల నుంచి ఏసీబీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. గడిచిన 11 గంటలుగా ఆయా ప్రాంతాల్లో

మిగతా 12లో..

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

తటస్థ విచారణకు తాము సహకరిస్తాం

భారత్ నుంచి ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం

సింధూజలాల నిలిపివేత ఏకపక్ష నిర్ణయం

**పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ ప్రకటన**

ఇస్లామాబాద్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే న్యూఢిల్లీ తీసుకున్న పలు నిర్ణయాలపై పొరుగుదేశంలోని పలువురు మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మౌనం వీడారు. పహల్గాం దాడి పై తటస్థ దర్యాప్తునకు తాము సిద్ధమేనని ప్రకటించారు. అలాగే ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొంటామంటూ వ్యాఖ్యానించారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పాకిస్తాన్ మిలిటరీ అకాడమీ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్న షెహబాజ్ షరీఫ్.. ఉద్రిక్తతల గురించి స్పందించారు. పహల్గాంలో ఇటీవల జరిగిన విషాదకర ఘటనతో మరోసారి మన దేశం నిందలు ఎదుర్కొంటోంది. ఆ ఘటనపై తటస్థ, పారదర్శక, విశ్వసనీయ దర్యాప్తులో పాల్గొనేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. శాంతికే మా ప్రాధాన్యం అని షరీఫ్ తెలిపారు. ఉగ్రవాదాన్ని తాము కూడా ఖండిస్తామంటూ శాంతి వచనాలు వల్లె వేశారు. ఈసందర్భంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేస్తామంటూ ఇటీవల భారత ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై షరీఫ్ పరోక్షంగా స్పందించారు. మా దేశ భద్రత, సార్వభౌమత్వంపై

మిగతా 12లో..

## సింధూజలాల నిలిపివేత నిర్ణయం

**పాక్‌లో తీవ్ర నీటి సంక్షోభం.. తాజా పరిస్థితులపై మీమ్స్**

న్యూఢిల్లీ,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు సింధు జలాలను సరఫరా కాకుండా నిలిపి వేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయంతో పాక్ అల్లాడుతోంది. అసలే నీటి కొరతతో అల్లాడి పోతున్న పాకిస్తాన్‌కు భారత్ నిర్ణయంతో పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. నీటి సరఫరా నిలిపి వేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా తప్పుబట్టింది. నీటిని నిలిపివేయటం యుద్ధానికి కాలు దువ్వటమే అంటూ మండిపడింది. మొత్తానికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించింది. అయితే, గత కొద్దిరోజుల నుంచి

మిగతా 12లో..

# నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక

- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- 25 లక్షల మంది వస్తారని పార్టీ వర్గాల అంచనా
- కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- కొత్త చరిత్ర సృష్టిస్తుందని అంటున్న కేటీఆర్
- గులాబీమయమైన ఓరుగల్లు
- రజతోత్సవ సభకు సిద్ధమైన ఎల్కతుర్తి
- భారీగా ఏర్పాట్లు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు



హైదరాబాద్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ ఆదివార్ వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో జరుగనుంది. దీనికోసం బిఆర్ఎస్ భారీగా ఏర్పాట్లుచేసింది. దాదాపు 25 లక్షల మంది జనం వస్తారని అంచనా వేస్తున్నారు. అధికారం కోల్పోయాక, పార్లమెంటు ఎన్నికల్లో బొ÷–కబోర్లా పడ్డ తరవాత జరుగుతున్న సభ కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. పార్ఈ అధినేత కెసిఆర్ గత కొతకాలంగా ఫామ్‌హౌజ్‌కే పరిమతం అయ్యారు. ఈక్రమంలో ఆదివారం నాటి సభలో కెసిఆర్ ఏం సందేశం ఇస్తారన్నది ఆసక్తిగా ఆమరింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో వరంగల్ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఓరుగల్లు వేదికగా జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ సైనికులతో పాటు తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న

మిగతా 2లో..

# సంపాదకీయం

## కెసిఆర్‌కు ఆత్మవిమర్శ చేసుకునే ధైర్యం ఉందా ?

రాజకీయాల్లో విమర్శలే కాదు..ఆత్మవిమర్శలూ అవసరం. ఆత్మవిమర్శ చేసుకుంటూ ముందుకు సాగితేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది. ఎంతసేపు ఎదుటి పార్టీని తిడుతూ రాజకీయ పబ్బం గడపుకోవడం ద్వారా లక్ష్యం నెనరవేరదు. ముఖ్యంగా ఆదివారం రజతోత్సవ సభ జరుపుకోబోతున్న టిఆర్ఎస్ ఉరఫ్ బిఆర్ఎస్ వరంగల్ వేదిక నుంచి విమర్శలను పక్కన పెట్టి ఆత్మవిమర్శ చేసుకోవాలి. తొమ్మిదిన్నరేళ్ల కాలంలో చేసిన పాపాలకు, వస్తున్న విమర్శలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటామని ప్రకటించాలి. తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలు లేకున్నా..బిఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల అధికారం మారింది. తెలంగాణను అద్భుతంగా అభివృద్ది చేశామని చెబుతున్న బిఆర్ఎస్ నేతలు ఈ డబ్బాకొట్టుకునే విధానాన్ని మానుకోవాలి. ప్రధానంగా కాళేశ్వరం వల్ల లక్షకోట్లు గంగపాలయ్యాయి. అందులో కెసిఆర్ కుటుంబానికి ఎంత ముట్టిందనేది వారికి తెలుసు. అలాగే ధరణితో రైతులను, ప్రజలను ఆగం చేశారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, సామాన్యుల భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వేలాది ఎకరాలు అప్పనగా ఎందరికో కట్టబెట్టారు. ఎన్నో భూములను తెగనమ్మారు. మియాపూర్ భూములపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నయీం డైరీని మల్లన్నసాగర్‌లో కలిపేశారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో పేదల భూములను, ఇళ్లను గుంజుకుని వారిని రోడ్డున పడేసి, కుక్కకు బొక్కేసినట్లు కొంత పడేశారు. వారు గౌరవంగా బతికేలా చేయలేదు. వారి ఉసురు తీసుకున్న తీరు ప్రజలందరికీ తెలుసు. లిక్కర్ బిజినెస్‌లో కవిత తలదూర్చి తెలంగాణ పరువు తీసారు. ఎదుటి పార్టీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా తమ దొడ్లో కలుపుకున్నారు. ఇకపోతే తాహతుకు మించి అప్పులు చేసి, అభివృద్ధి చేశాని నమ్మించి, బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణను చేశారు. ఇవన్నీ కంటికి కనిపిస్తున్న పచ్చి నిజాలు. వీటికి సాక్ష్యాలు అక్కర్లేదు. ఫోన్ ట్యాపింగ్ లాంటి దగుల్బాజీ పనులు ఇంకా ఎన్నో ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం, మనుగడ సమీక్షించుకుని ముందుకు సాగాలి. ప్రజలు ఇచ్చిన అధికారన్ని ఎలా దుర్వినియోగం చేసారో గుర్తించాలి. ఇక అసెంబ్లీకి సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజుకే పరిమితం కావడం వెనకాల ఉన్న మతలబు ఏమిటో కూడా చెప్పాలి. అన్నింటి కంటే ముఖ్యంగా తెలంగాణ ఏర్పడినప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఎట్లా అప్పుల పాలైందో కూడా తెలియజేయాలి. కనీసం ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని దుస్థితిలోకి ఎట్లా తన నాయకత్వంలో తీసుకెళ్లారో వివరించాలి. అంతేకాదు తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలిదానమిచ్చిన 1300 మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలోని ముఖ్యమైన లక్ష్యాల్లో ఒకటి ఉద్యోగాల భర్తీ. యూనివర్సిటీల్లో కనీసం ఒక్క కొలువునైనా ఎందుకు భర్తీ చేయలేకపోయారో చెప్పాలి. తమ జేబులు నింపడానికి, తమ కుటుంబ నేతల కడుపు నింపడానికి జరిగిన ప్రాజెక్టుల అవినీతి మీద వివరణ ఇవ్వాలి. బిఆర్ఎస్ ఉత్థాన పతనాలు గుణపాఠ్ కావాలి. ఒక నిర్దిష్టమైన లక్ష్యం కోసం పుట్టిన ప్రాంతీయ పార్టీగా ప్రజల ఆదరణ పొందిన బిఆర్ఎస్ తన ప్రయాణంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా.. అనేక చీకటి కోణాలు. కుంభకోణాలకు కారణభూత మయ్యింది. నేలవిడిచి సాము చేసిందన్న చందంగా అసలు పాలన గాలికి వదిలి స్వార్ధ రాజకీయాల కోసం చేయని తప్పు లేదు. ప్రజాసంఘాలు, కవులు, రచయితలు, కళాకారులు, విద్యావంతులు అంతా కలసి నడిపిస్తేనే టిఆర్ఎస్ నడిచింది. కానీ ఇదంతా తన ఒంటిచేతి చలవని, తానే అసలుసిసలు పోరాటాన్ని చేసానని కెసిఆర్ చెప్పడం మానుకోవాలి. తెలంగాణ యావత్తూ వెంటన నడిస్తేనే కెసిఆర్ పని సులభం అయ్యింది. మలిదశ ఉద్యమానికి అనేకమంది పునాదులు వేశారు. తెలంగాణ జనసభ వంటి సంఘాలు, మారోజు వీరన్న, గాదె ఇన్నయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, కేశవరావు జాదవ్, పాశం యాదగిరి, కొల్లూరి చిరంజీవి, ప్రొ. జయశంకర్, ప్రొ. బియ్యాల జనార్ధన్, బెల్లి లలిత వంటి వ్యక్తులు తెలంగాణ ఆకాంక్షను కాపాడడానికి శక్తిమేరకు కృషి చేశారు. ఉద్యమానికి రాజకీయ ప్రతిపత్తి లభించడం అనేది రెండవసారి కేసీఆర్ రూపంలోనే లభించినా.... ప్రజల్లో రగులుకుంటున్న ప్రత్యేక తెలంగాణ ఆకాంక్ష అన్న ఉద్యమ వేడిని కేసీఆర్ ఉపయోగించుకున్నారు. ఇవన్నీ కూడా కాదనలేని సత్యాలు. ఇవన్నీ విస్మరించి గత పదేళ్ల అధికారంలో ఉన్న కాలంలో కెసిఆర్, ఆయన చంచాలు వీరందరినీ విస్మరించి తామే వీరులం, శూరులం అని ఉద్యమకారులను చులకన చేశారు. 2001లో జలవిహార్ వేదికగా రాజకీయ పార్టీకి అంకురార్పణ చేశాక అది ముందుకు నడిచిందంటే...ప్రజల అందదదండలతోనే అన్నది విస్మరించరాదు. కెసిఆర్ తన స్వార్ధ రాజకీయాలకు తెలంగాణను వాడుకున్నారు. కానీ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా జయశంకర్ సార్ లాంటి వారు కెసిఆర్‌ను నమ్మి నడిపించారు. మలిదశ ఉద్యమం ఊరూరికి విస్తరించి తెలంగాణ ఆకాంక్ష మరింత పదునెక్కగలిగిందంటే అందుకు..ప్రజల్లో ఉన్న ప్రత్యేక ఆకాంక్ష మాత్రమే. ఆ సమయంలో కెసిఆర్ ఉన్నా మరొకరు ఉన్నా తెలంగాణ ఉద్యమం ముందుకు సాగేది. అయితే ఉద్యమ గమ్యాన్ని ముద్దాడేలా చేసిన ప్రజలను విస్మరించి, స్వార్థచింతనతో పాలన సాగించడం వల్లనే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. దీనిపై కెసిఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆత్మపరిశీలన చేసుకోవాలి. తెలంగాణ కోసం గులాబీ జెండాను ప్రజలే నిలబెట్టారన్న విషయాన్ని విస్మరించి నేలవిడిచి సాము చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని, జీవితాలు బాగుపడతాయని సబ్బండవర్గాలు ఆశించి భంగపడ్డాయి. ప్రజలంతా ఇంతటి అంకితభావంతో అండగా నిలిస్తే... కేసీఆర్ మాత్రం పక్కా రాజకీయ నేతగా ఆలోచించారు. తను, తన కుటుంబమే తెలంగాణ అని భావించారు. తెలంగాణకు ఒక స్వీయ రాజకీయ శక్తి అవసరం అన్న ఆలోచన నుండి కేసీఆర్ యూటర్న్ తీసుకోవడం తెలంగాణ రాకముందే మొదలైంది. దళితుణ్ణి ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి తప్పాడు. మాట తప్పడం అనేది అధికారంలోకి వచ్చాక నిత్యకృత్యంగా మారింది. తెలంగాణ పేగుబందాన్ని తెంపుకుని అధికారం కోసం జాతీయ రాజకీయాలంటూ కొత్త పోకడలకు పోయారు. ఉట్టికి ఎగలేనమ్మ..ఆకాశానికి ఎగిరిందన్న సామెత ను రుజువు చేశారు. తెలంగాణ అంతా బంగారం అయ్యిందన్న ప్రచారం మొదలు పెట్టారు. ధనిక రాష్టరం అన్నారు. రియల్ రంగంలో అడుగులు వేశారు. పార్టీ పేరును 'భారత రాష్ట్ర సమితి'గా మార్చుకొని దేశ రాజకీయాలవైపు అర్రులు చాచి, దారుణంగా విఫలమయ్యారు. ఇంత రాజకీయ దురాశ ఉంటే ప్రజలు మాత్రం వేరుగా ఎందుకు ఆలోచిస్తారు. అందుకే కర్రుకాల్చి వాతపెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం దక్కకుండా చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మరింతగా వాతలు పెట్టారు. ఇవన్నీ ఆలోచన చేసుకుని ఇప్పుడు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏడాదిన్నర కాకుండానే కాంగ్రెస్ మీద అగ్గిమీద గుగ్గిలంలా లేస్తే..ప్రజలు గతాన్ని మరచి పోరు. తప్పిదానలు నెమరు వేసుకునే సమయమిది. అధికారంలోకి వచ్చాక కేసీఆర్ రాచరికపు పోకడలకు బీజం వేశారు. తనను కలవడమంటేనే...రాజును కలిసేంత అన్న తీరుతో వ్యవహరించారు. రాజును కలిసే డోర్లు మూసుకు పోయాయి. సిఎంను కలవాల్సిన పనేముందని యువరాజు ఆక్షేపించారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ తన జాగీరు అన్నట్లుగా నిరంకుశ పోకడలకు పోయి ఇవాళ నీతుల చెబితే వినడానికి ప్రజలు సిద్దంగా లేరు. రజతోత్స సభలో తప్పులపై చర్చ చేయాలి. ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి.

## నేను ఈ దేశ కోడలును.. ఇక్కడే ఉండనివ్వండి

### సీమా హైదర్ వీడియో విడుదల

న్యూఢిల్లీ,ఏప్రిల్26(ప్రజాజ్యోతి): పహల్‌గామ్ ఉగ్ర దాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం దాయాది పాకిస్తాన్ విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం విదితమే. వాటిలో భాగంలో భారత్‌లో ఉంటున్న పాకిస్తానీలను ఈ నెల 27 నాటికి దేశం విడిచి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. విదేశాంగ మంత్రిత్వశాఖ. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. పాక్ పౌరులకు జారీ చేసిన వీసాలు అన్నీ ఈ నెల27తో రద్దు అవుతాయని ఎంఇఎ తెలిపింది. అయితే, మెడికల్ వీసాలపై ఉన్నవారికి మాత్రం 29 వరకు ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ క్రమంలో పాక్ జాతీయురాలు సీమా హైదర్‌ను దేశం నుంచి బహిష్కరిస్తారని వార్తలు వచ్చాయి. దీనిపై సీమా హైదర్ తాజాగా స్పందిస్తూ ఒక వీడియో విడుదల చేసింది. 'నేను పాకిస్తాన్ తనయను. కానీ ఇప్పుడు భారత కోడలిని' అని ఆమె తెలిపింది. తనకు పాక్ వెళ్లే ఉద్దేశం లేదని, ఆ దేశానికి తనను పంపవద్దని, భారత్‌లోనే ఉండేందుకు అనుమతించాలని సీమా ప్రధాని నరేంద్ర మోడీకి, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు విజ్ఞప్తి చేసింది. 2023లో తన ప్రియుడు సచిన్ మీనాను వివాహం చేసుకున్నప్పుడే తాను హిందు మతాన్ని స్వీకరించినట్లు– ఆమె గుర్తు చేసింది. దాయాది పాక్‌పై భారత్ అంతటా వ్యతిరేకత ఉన్నప్పటికీ సీమా హైదర్‌ను దేశంలో నివసించడానికి అనుమతిస్తారని ఆశిస్తున్నానని ఆమె తరఫు న్యాయవాది ఎపి సింగ్ చెప్పారు. సీమా హైదర్ భారత పౌరుని పెళ్లాడి, ఒక కుమార్తెకు జన్మ ఇచ్చిందని ఆయన తెలిపారు. అందుకే ఆమె పాక్ పౌరురాలు కాదని, భారత్‌ను విడిచి వెళ్లవలసిన అవసరం ఉండకపోవచ్చునని న్యాయవాది అన్నారు. కాగా, పాకిస్తాన్‌కు చెందిన సీమా హైదర్ ఆన్‌లైన్‌లో పబ్‌జి గేమ్ ద్వారా పరిచయమైన యుపికి చెందిన సచిన్ మీనా కోసం తన నలుగురు పిల్లలతో కలసి 2023 మేలో కరాచీ నుంచి భారత్‌కు వచ్చిన విషయం విదితమే. ఆమె దేశ సరిహద్దు దాటి అక్రమంగా భారత్‌లోకి అడుగుపెట్టి, ఆ తరువాత ప్రియుని పెళ్లాడింది.

# యువత రాజకీయాల్లోకి రావాలి

మొదటిపేజీ తరువాయి..

కానీ, ఈ పాదయాత్రలో నేను ప్రజలపై నా ప్రేమను వ్యక్త పరచగలిగాను అని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. నేను ఎప్పుడైతే ప్రజలపై నా ప్రేమను వ్యక్తపరిచానో అప్పటినుంచి అందరూ స్పందిస్తున్నారని తెలిపారు. యాత్రలో కొన్ని సార్లు స్టక్ అయ్యాను.. అప్పటి నుంచి నన్ను చాలా మంది ఇష్టపడటం మొదలు పెట్టారు.. ఓ చిన్న




అమ్మాయి వచ్చి లవ్ యూ అని చెప్పింది.. ఆ తర్వాత నేను కూడా నా ఇష్టాన్ని ఎక్స్ ప్రెస్ చేస్తూ వచ్చాను అన్నారు. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశాలకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో ఆయనకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు స్వాగతం పలికారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు– రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం– వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి. హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టు–కున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు– రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు– ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు

అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ– ఏర్పాటు– చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టు–బడులు తెచ్చాం.. మహిళలను కోటీ–శ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టు–కున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు– ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుందని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## దారితప్పి వస్తున్న రాహుల్‌కు స్వాగతం

హైదరాబాద్,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీ గారికి స్వాగతం అని వ్యంగ్యంగా అన్నారు. మోసపూరిత హామీలు.. అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను నిండా ముంచేసి హైదరాబాద్‌కు వస్తున్న రాహుల్ గాంధీకి సుస్వాగతం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా రాహుల్ గాంధీకి ఎమ్మెల్సీ కవిత పలు ప్రశ్నలు సంధించారు. 16 నెలల పాలనలో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం రాచిరంపాన పెట్టిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. హైడ్రా, మూసీ పేరుతో పేద ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందని.. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని తెలిపారు. ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే మీరు తెలంగాణలో మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. మీ మౌనం దేనికి సంకేతమని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని పేర్కొన్నారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు చేస్తున్నారని, వేధింపులకు గురిచేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు.. అక్రమ కేసులు.. అరెస్టులతో వేధించారని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ హైదరాబాద్ పర్యటనలో హెచ్‌సీయూను సందర్శించి లాఠీ దెబ్బలు తిన్న, వేధింపులకు గురైన విద్యార్థులను పరామర్శించాలని రాహుల్‌గాంధీకి సూచించారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, మీ సోదరి ప్రియాంకా గాంధీని.. మిమ్మల్ని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారని విమర్శించారు. బిహార్ లో విద్యార్థుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. మీరు, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీ–ల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. డిసెంబర్ 9 , 2023 న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని.. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు–పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని.. అయినా మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకు అని అడిగారు. కళ్యాణ లక్ష్మితో పాటు– తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు.. ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ– విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

## యూఎస్ విద్యార్థులకు భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి..

తగ్గింది. ప్రధానంగా ఇటీవల కోర్టు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టింది. నిర్ణయాన్ని రద్దు చేసింది దీంతో ట్రంప్ సర్కార్ ఆ విద్యార్థుల లీగల్ స్టేటస్‌ను పునరుద్ధరించింది. ఈమేరకు అమెరికా ప్రభుత్వానికి చెందిన ఓ న్యాయవాది తాజాగా వెల్లడించారు. వీసాలు రద్దయిన వారిలో కొంతమంది భారతీయ విద్యార్థులు కూడా ఉన్నట్లు సమాచారం. ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే వారి చట్టబద్ధ హోదాను తొలగించినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. విదేశీ విద్యార్థులపైనా ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వివిధ కారణాలతో 187 కాలేజీలకు చెందిన 1200 మందికి పైగా విదేశీ విద్యార్థుల వీసా లేదా వారి చట్టబద్ధ హోదాలను రద్దు చేసింది. దీంతో డిపోర్టేషన్, నిర్బంధం ముప్పు పొంచి ఉండటంతో ఆ విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడగా.. కొందరు రహస్య ప్రదేశాల్లో తల దాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాల రద్దుపై విద్యార్థులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు.. విద్యార్థుల వీసా రద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాను తాత్కాలికంగా పునరుద్ధరించింది. సాధారణంగా వీసా లేదా చట్టబద్ధ హోదా రద్దయినప్పుడు.. విదేశీ విద్యార్థుల వివరాలను పొందుపర్చే స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ డేటాబేస్ నుంచి వారి వివరాలు తొలగిస్తారు. అయితే, ఈ రికార్డుల టెర్మినేషన్‌కు సంబంధించిన ట్రంప్ సర్కారు త్వరలోనే కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు తొలగించిన విద్యార్థుల రికార్డులన్నింటినీ తిరిగి యాక్టివేట్ చేస్తున్నట్లు– ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో ఆయా విద్యార్థులకు చట్టబద్ధ హోదా లభిస్తుందన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, టన్నెల్‌లో నిరంతరం పనిచేసిన ఎక్స్‌కవేటర్లు గురువారం బయటకు వచ్చాయి. శిథిలాల తొలగింపు దాదాపు పూర్తయినప్పటికీ, ప్రమాదకరమైన జోన్‌లో మాత్రం ఇంకా తొలగించాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక కమిటీ సూచనల మేరకు, సహాయక చర్యలను మూడు నెలల పాటు నిలిపివేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఫిబ్రవరి 22న దుర్ఘటన సంభవించిన విషయం తెలిసిందే. శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ)సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలను నిలిపివేయాలని సాంకేతిక కమిటీ– నిర్ణయానికి వచ్చింది. టన్నెల్ యొక్క ఇన్లెట్ వైపు నుండి 13.6 కిలోమీటర్ల తర్వాత ముందుకు వెళ్లడం సురక్షితం కాదని కమిటీ– స్పష్టం చేసింది. ఈ మేరకు, గురువారం జలసౌధలో రెవెన్యూ శాఖ (విపత్తులు) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధ్యక్షతన సాంకేతిక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఏపీలోని ఎన్‌డీఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండెంట్, నేషనల్ జియోఫిజికల్ పరిశోధనా సంస్థ డైరెక్టర్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డిప్యూటీ– డైరెక్టర్, నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ భూశాస్త్రవేత్త , బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) నుండి టన్నెల్ నిపుణులు పరీక్షిత్ మెహ్రా పాల్గొన్నారు. వారి సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నారు.

# నేడు వరంగల్‌లో బీఆర్ఎస్ వజ్రోత్సవ వేడుక



మొదటిపేజీ తరువాయి..

పార్టీ ముఖ్యనేతలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే, ప్రతి గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఉదయాన్నే గులాబీ జెండాలు ఆవిష్కరించి కదలి రావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న ప్రతిష్ఠాత్మక సభ కావడంతో, సభకు హాజరయ్యే వారు గులాబీ రంగు దుస్తులు ధరించి



రావాలని కోరారు. రాష్ట్ర నలుమూలల నుంచి సభకు తరలి రావాలనే ఉత్సాహం ప్రజల్లో పెద్ద ఎత్తున కనిపిస్తుంది.. వారందరినీ సమన్వయం చేసుకుని అనుకున్న సమయానికి సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళిక వేసుకోవాలన్నారు. పార్టీ సిల్వర్ జూబ్లీ సభకు తరలి వచ్చే ప్రతి వాహనానికి అన్ని వైపులా గులాబీ జెండాలు కట్టు–కుని ఉత్సాహంగా బయలుదేరాలని కేటీఆర్ సూచించారు. ఇక, ఎండల వల్ల ఇబ్బంది లేకుండా ప్రతి బస్సులో మంచి నీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు–, భోజన వసతులకు సంబంధించిన ఏర్పాట్లు– చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ సూచించారు. తెలంగాణ నలువైపుల నుంచి తరలి వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ కాకుండా ఇప్పటికే రూట్ మ్యాప్ పంపించాం.. దానికి అనుగుణంగానే ఆయా రూట్లలో సభ స్థలికి చేరుకోవాలన్నారు. సభా ప్రాంగణానికి 30 కిలోమీటర్ల దూరం నుంచి రోడ్లపై ఎక్కడ వాహనాలు నిలపరాదు.. నేరుగా సూచించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొని వాహనాలను నిలపాలి.. అనేక ప్రాంతాల్లో పార్టీ వాలంటీ–ర్లు ఎప్పటికప్పుడు మార్గనిర్దేశర చేయడానికి సిద్ధంగా ఉంటారని తెలిపారు. చారిత్రక సభలో కేసీఆర్ ప్రసంగంపై అన్ని వర్గాల్లో పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది.. రాష్ట్ర రాజకీయాల్లో ఈ సభ సరికొత్త చరిత్రను సృష్టించబోతోందని కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్ నగరం గులబీమయంగా మారింది.ఎక్కడ చూసినా గులాబీ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 14 ఏళ్ల పాటు– సుదీర్ఘంగా పోరాటం చేసి.. ఎన్ని అవమానాలు ఎదురైనా.. ఉద్యమమే ఊపిరిగా.. రాష్ట్రాన్ని సాధించుకోవాలన్న కసితో పోరాడి చివరకు తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నది సాధించింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు. ఈ గులాబీ పార్టీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఇక, 2022లో టీఆర్ఎస్‌ను కేసీఆర్.. భారత రాష్ట్ర సమితిగా మార్చారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న ఈ కారు పార్టీ ఆవిర్భవించి 27 నాటికి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటుంది. ఈ నేపథ్యంలో రజతోత్సవ సభను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ వేదికగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి మండలంలో ఆదివారం నిర్వహించబోతున్నారు. ఈ రజతోత్సవ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కారు పార్టీ.. తన బలం, బలగాన్ని అధికార పార్టీకి మాత్రమే కాకుండా దేశమంతా మరోసారి చూపించాడానికి సిద్ధమైంది. ఇందు కోసం 1,213 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మరో 154 ఎకరాల్లో ప్రధాన వేదికను సిద్ధం చేశారు. సుమారు 500 మంది ముఖ్య నేతలు కూర్చునేలా భారీ వేదికను తయారు చేశారు. అలాగే, వాహనాల పార్కింగ్ కోసం 1,059 ఎకరాల్లో విశాలమైన స్థలాన్ని బీఆర్ఎస్ పార్టీ కేటాయించింది. అలాగే, సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు– చేశారు. సుమారు 10 లక్షల వాటర్ బాటిల్స్, 16 లక్షల మజ్జిగ ప్యాకెట్లు–, 6 అంబులెన్స్‌లు, 12 వైద్య శిబిరాలు, 1,200 తాత్కాలిక మరుగుదొడ్లను కూడా ఏర్పాటు– చేశారు. ఇక, పార్కింగ్ కోసం 2,000 మంది వాలంటీ–ర్లు నిరంతరం విధులు నిర్వహించనున్నారు. అంతేకాదు.. విద్యుత్ సమస్య రాకుండా 250 జనరేటర్లను ఏర్పాటు– చేశారు. ఇక, ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలి రానున్నారని పార్టీ నేతలు తెలియజేస్తున్నారు. అందుకు తగ్గట్టు–గానే.. 3000 ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకుంది. ఈ బస్సులే కాకుండా.. డీసీఎంలు, ట్రాక్టర్లు, కార్లు, వ్యాన్లు ఇలా వేల సంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్స్‌లతో జనాలను వరంగల్ సభకు తరలించనున్నారు.అయితే, చాలా రోజులుగా ఫామ్ హౌస్ కే పరిమితమైన గులాబీ దళపతి కేసీఆర్ చేయబోయే ప్రసంగం గురించి రాష్ట్ర ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలన, పథకాల అమలు, కాంగ్రెస్ నేతల విమర్శలు ఇలా అన్నింటిపై ఆయన ఎలా రియాక్ట్ అవుతారోనని అందరు ఎదురు చూస్తున్నారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేసేలా, భవిష్యత్తులో పార్టీ అనుసరించాల్సిన ప్రణాళికలను కూడా ఇదే వేదిక నుంచి కేసీఆర్ వివరించే అవకాశం ఉందని సమాచారం.

# సామ్, మామ్ పిల్లలను గుర్తించాలి

## జిల్లా సంక్షేమ శాఖ అధికారి డిఆర్ ఆడేపు, భాస్కర్

**వాంకిడి ఏప్రిల్ 26,(ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల యొక్క ఎత్తు బరువులు తీసి వారి ఆరోగ్య స్థితిని అంచనా వేసి, సామ్, మామ్ పిల్లలను గుర్తించి నివేదికలు సమర్పించాలని అంగన్వాడీ టీచర్లకు శనివారం బంబారా గ్రామంలోని రైతువేదికలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి డిఆర్.ఆడేపు.భాస్కర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి, వారికి అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్య స్థితిని మెరుగు



పరిచి,ప్రతి రోజు ఆన్లైన్‌లో పోషణ ట్రాకర్లో వివరాలను విధిగా నమోదు చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు సక్రమంగా పౌష్టికాహా రం అందించాలని సూచించారు.పిల్లలలో 0-6 సంవత్సరాలు యొక్క ఎత్తు, బరువులు సరిగ్గా తీసి వారిలో పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లల్ని గుర్తించి వారికి ప్రభుత్వం ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యాన్ని మెరుగు పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోషన్ అభియాన్ కో ఆర్డినేటర్ గోపాల క్రిష్ణా, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు భారతి,కుమారి,లత, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ తౌఫీక్,జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో మే డేను ఘనంగా నిర్వహిద్దాం

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి - కార్మిక హక్కుల కోసం అందరూ ఐకమత్యంతో పోరాడాలి
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ - చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మే డే కు సంబంధించిన గోడ పత్రిక విడుదల



**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) :** అమరుల స్ఫూర్తితో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహిద్దాం అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అన్నారు.చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడ పత్రిక విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి హాజరై కార్మికులతో కలిసి మేడే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 8 గంటల పని దినం కోసం పోరాటం చేసి సాధించుకున్న రోజునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మేడేగా జరుపుకుంటామని అమరుల స్ఫూర్తితో ఏర్పడిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని కార్మికులందరూ కలిసి వాడవాడల పారిశ్రామిక ప్రాంతాలలో లేబర్ అడ్డాల దగ్గర ఘనంగా కార్మికుల పండగ జరుపుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పని దీనాలు కొన్ని రాష్ట్రాలలో అమలు జరుగుతుందని పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని పెట్టుబడి వర్గానికి బడా పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తూ సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడలుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కార్మికులు అందరూ కలిసికట్టుగా ఉండి హక్కుల సాధనకై పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బిఓసి జిల్లా కార్యవర్గ సభ్యులు జై శ్రీనివాస్, రామచందర్ కార్మికులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ బంద్ విజయవంతం



**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** పహల్గాంలో పర్యటకులపై దాడిని ఖండిస్తూ నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో శనివారం బంద్ జరిగింది ఈ చర్యకు నిరసనగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా మద్దతు పలుకుతూ భారతీయ సాంప్రదాయాన్ని నిలబెట్టుతున్నారు. హిందూ ఉత్సవ సమితి బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు ఖానాపూర్ వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందుకు సహకరించి దేశం పట్ల గల అభిమానాన్ని చాటుకున్నారు బందు శాంతియుతంగా విజయవంతంగా జరిగింది.

# చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి

## ఎల్లాపూర్‌లో 2003, 2004 10వ తరగతి బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం



**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేని ఆ రోజుల్లోనే క్రమశిక్షణ తొ కూడిన చదువులు చదివామని నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాతల్లాపూర్ హైస్కూల్ 2003 -2004 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. 21 సంవత్సరాల తర్వాత పాత స్నేహితులు అందరం కలవడం చాలా సంతోషంగా ఉందని పాల్గొన్న విద్యార్థులు అన్నారు ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి ,వెంకన్న , నాగన్న, పద్మ హాజరయ్యారు. ఈ ప్రోగ్రాం ఆర్గనైజ్ చేయడానికి జబర్దస్త్ కమెడియన్ బుల్లెట్ భాస్కర్ టీం లో పనిచేస్తున్న బుల్లెట్ జితేందర్ పాల్గొన్నారు ఇందులో పూర్వ విద్యార్థులు.శ్రీహరి, జనార్ధన్ , దయాకర్ ,నరేష్, లక్ష్మీనారాయణ, రవి, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం లో విద్యార్థులు వాళ్ళ చిన్ననాటి జ్ఞాపకాలని విషయాలను గుర్తు చేసుకొన్నారు.

# మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**నార్నూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) :** మధ్యాన భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని నార్నూర్ మండల కేంద్రంలో మధ్యాన భోజన రాష్ట్ర సభ్యుడు ఝాడే. నాందేవ్ ఆధ్వర్యంలో మధ్యాన భోజన కార్మికులు సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మధ్యాన భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం పదివేల రూపాయలు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది వెంటనే తొందరలో అమలు చేయాలి. వంట కార్మికులను తొలగించకుండా జి.యో విడుదల చేయాలి. .ప్రభుత్వమే వంట గ్యాస్ ను సరఫరా చెయ్యాలని ఈ కార్యక్రమంలో ఝాడే.తాయి, శివా బాయి, సక్రవంతి, శివబాయి, సులోచనబాయి, జైతుబాయి, గిర్జా బాయి, రాంబాయి, జన్నబాయి, భూంబాయి, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడిలో చదువు విద్యార్థుల భవిష్యత్తు మెరుగు



**కడెం, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) :** సర్కారు బడిలో చదువు విద్యార్థుల భవిష్యత్తు మెరుగు అని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కో రుతూ ఓ ప్రధానో పాధ్యాయు డు కడెం మండలంలోని ఎల గడప గ్రామంలో విస్తృత ప్రచా రం నిర్వహించారు. ఆయన చేసిన ప్రచారం ప్రజలను ఎం తో ఆకట్టుకుంది. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, రెండు జతల దు స్తులు, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గుడ్లు ఇస్తుందని, సర్కార్ బడికి త మ పిల్లలను పంపించాలని ప్రధానోపాధ్యాయులు కూ చన పల్లి శ్రీనివాస్ కోరారు. గ్రామస్థు ల ఉపాధిహామీ పని పూర్తయి న తర్వాత గ్రామ ప్రజలందరిని సమావేశ పరచి విద్యవల్ల కలి గే ప్రయోజనం గురించి చెప్పా రు. ఈ సందర్భంగా చదువు వల్ల కలిగే ప్రయోజనం గురించి పాటలు పాడుతూ వివరించా రు. ఈ కార్యక్రమంలో శేఖర్ సే టు, నాయకులు రహీం, సలీం, తురాబ్, ఒం టికారి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొ న్నారు.

# పలు అంగన్వాడిలో గ్రాడ్యుయేషన్ వేడుకలు





**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ ఐసిడిఎస్ పరిధిలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి ఇందులో భాగంగా విద్యార్థులకు అసైన్మెంట్ కార్డులను పంపిణీ చేశారు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి పిల్లల పట్ల మెదలాల్సిన తీరును సూపర్వైజర్ శ్యామల వివరించారు అంగన్వాడి బడుల ద్వారా అలవాటు పడిన విద్యార్థులను ఒకటవ తరగతిలో చేర్పించాలని కోరారు పట్టణంలోని అంబెద్కర్ నగర్ బర్కత్పుర కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు సరళ, వరలక్ష్మిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇందులో అంగన్వాడి ఆయాలతో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభలో కీలక నిర్ణయాలు



ఖానాపూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్

**ఖానాపూర్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ పోరుగడ్డ వరంగల్లో నేడు జరిగే బిఆర్ఎస్ పార్టీ 25వ రజితోత్సవ సభలో పార్టీ కీలక నిర్ణయాలు తీసుకోనిందని నిర్మల్ జిల్లా ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ అన్నారు ముఖ్య నాయకుల సమావేశాల్లో పార్టీ ఆవిర్భావ కర్త అగ్ర నేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పాల్గొనున్న సభలో మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు తెలంగాణ స్థాయి పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు పార్టీ సమస్త గత దశ దిశ ఏర్పాటుకు సూచనలు చేయనున్నారని జాన్సన్ నాయక్ అన్నారు నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ముధోల్ నియోజకవర్గాల పార్టీ శ్రేణులు ఖానాపూర్ మెట్పల్లి మీదుగా కరీంనగర్ వరంగల్ చేరుకుంటారని ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండల కార్యకర్తలు సైతం ఖానాపూర్ మీదుగా వరంగల్ వెళ్లగా ఉట్నూర్ ఇంద్రవెల్లి తదితర మండల గ్రామాలతో పాటు జన్నారం వాసులు అక్కడనుండి అక్కడే నేరుగా వరంగల్ చేరుకుంటారని తెలిపారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల టార్గెట్ గా కృషి చేయాలని పిలుపునుఇస్తూ కాంగ్రెస్ బిజెపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వరంగల్ సభ తీర్మానిస్తుందని సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అసెంబ్లీ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ కోరారు.

# తేనె తీయడానికి చెట్టు ఎక్కి కింద పడి యువకుడు మృతి



**కడెం,ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** తేనె తీయడానికని చెట్టు ఎక్కి జారి కింద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఒకటి క డేం మండలంలో చోటు చేసు కుంది. నిర్మల్ జిల్లా కడెం మం డలం చిట్యాల్ గ్రామ శివారు లోని ఓ చెట్టుపై శనివారం తేనె తీయడానికి చెట్టు ఎక్కి చెట్టు పై నుండి జారీ కిందపడి ఓ యువకుడు మృతి చెందినట్లు కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. జగిత్యాల్ జిల్లా రా యికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన మల్లే ష్ (28) అనే యువకుడు తన స్నేహితులు ముగ్గురు వ్యక్తులతో కలిసి శుక్రవారం రాత్రి చి ట్యాల గ్రామ శివారులో గల చె ట్టు మీద నుండి తేనె తీయడా నికి చెట్టు ఎక్కాడు. అయితే చెట్టు పై నుంచి ప్రమాదవశా త్తు జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మల్లే శ్ ను అతనితోపాటు వచ్చిన ముగ్గురు వ్యక్తులు అడవిలో నుండి తీసుకువచ్చి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు చెప్పారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యా దు మేరకు ప్రమాదం పట్ల వి చారించి, కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

# జిన్నారం ఘటనపై డీజీపీని కలిసిన ఎంపీ రఘునందన్ రావు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(ఏప్రిల్26) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని శివాలయం ధ్వంసంపై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని హిందువులపై అన్యాయంగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారు" అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డీజీపీ కార్యాలయం వద్ద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మధ్యాహ్నం జరిగిన సంఘటనపై రాత్రి వరకూ స్పందించని పోలీసుల తీరును ఎంపీ డీజీపీకి వివరించారు. రఘునందన్ రావు డీజీపీతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, "మధ్యాహ్నం దుర్ఘటన జరిగినా సాయంత్రం వరకు పోలీసులు స్పందించలేదు. కానీ, హిందూ కార్యకర్తలపై మాత్రం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఇతరుల పేరిట మరికొన్ని కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు" అని విమర్శించారు. ఇప్పటివరకు 19 మందిని అరెస్టు చేసి జైలుకు పంపించి, ఇంకా అరెస్టులు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిన్నారం మదర్సాలో ఉండే చిన్నారులపై కూడా రఘునందన్ ఆరోపణలు చేశారు. "మదర్సా పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పగించారు. 12 ఏళ్ల లోపు ఉన్న పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు? మదర్సాలో ఉన్న పిల్లలు భారతదేశానికి చెందినవాళ్లేనా?" అంటూ ప్రశ్నించారు. "జిన్నారం మదర్సాలో పిల్లలు శివుని విగ్రహం ధ్వంసం తర్వాత లోపలికి వెళ్లిన వీడియోలు ఎందుకు బయటకు రావడం లేదు?" అని డీజీపీని ప్రశ్నించారు.

**మదర్సా స్థలంపై అనుమానాలు :** "జిన్నారం రామాలయ స్థలంలో మదర్సా ఎలా వచ్చింది?" అని కలెక్టర్‌ను ప్రశ్నించిన ఎంపీ, మదర్సాలో ఉన్న వారెవరన్నది అధికారులే స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే శివనగర్, సదాశివపేట ప్రాంతాల్లో మదర్సాల్లో ఉండే వారెవరన్న విషయాన్ని ప్రభుత్వం విచారించాలని అన్నారు.

పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఎంపీ రఘునందన్ సంఘటన చోటుచేసుకున్న తర్వాత సీసీ కెమెరాలు ఉన్నా, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉన్నా ఎందుకు వెంటనే చర్యలు తీసుకోలేదు? పోలీసులు గుమిగూడిన వారందరిని రిమాండ్ చేస్తున్నారు. ముత్యాలమ్మ దేవాలయం ఘటన అనంతరం ఇంటెలిజెన్స్ విఫలమైందని స్పష్టమవుతోంది" అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మదర్సాలో ఉన్న పిల్లల వివరాలను తెలియజేయాలని డిమాండ్ చేసిన రఘునందన్, "ఏ రాష్ట్రానికి, ఏ దేశానికి చెందినవాళ్లు ఉన్నారు అనేది డీజీపీ స్వయంగా పరిశీలించాలి. సమగ్ర నివేదిక ఇవ్వాలి" అని కోరారు.

**అహింసే మా ధర్మం... కానీ అవసరమైతే ప్రతిస్పందన తప్పదు :** "అహింసో పరమో ధర్మో" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, కానీ హిందువులను ఇబ్బంది పెడితే తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని ఎంపీ హెచ్చరించారు. "మేము శాంతి కోరుతున్నాం. కానీ, మమ్మల్ని ఉద్దేశపూర్వకంగా వేధిస్తే, హింసా మార్గం తప్పదు" అని పేర్కొన్నారు.

# కల్హేర్. ఖానాపూర్ కేణలో కుస్తీ పోటీలు

## నగదు బహుమతి అందచేత..



**కల్ ర్, 26 ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలో ని మండల కేంద్రమైన కల్హేర్ లోని ఖానాపూర్ (కె) గ్రామంలో అమ్మ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. కుస్తీ పోటీలకు .కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్ల యోధులు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. కుస్తీ పోటీలో గెలుపొందిన మల్ల యోధులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు. సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి. చేత నగదు బహుమతి అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మోహన్, మాణిక్ ప్రభు,. సహకార సంఘం సభ్యులు ఆధ్వర్యంలో అమ్మ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటన కానీ జరగ కుండా అందరికీ అమ్మ దేవానులు ఉండగలవని గ్రామ సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి అమ్మ దీవెనలు ఇవ్వాలని కోరుకున్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## సి.ఐ.టి యు. కార్యదర్శి రమేశ్..

**కల్ర్. 26. ఏప్రిల్ ప్రజా జ్యోతి :** సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గం మే 20న జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ, నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం స్తానిక సీఐటీయూ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు + 4 ఐలేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని మండి పడ్డారు. దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో. అభిమా నులు కార్యకర్తలు. దేశ సమక్షత కార్మిక పోరాటాన్ని అంగన్దొక్కాలను చూస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం కనువిప్పించడానికి అందరు కలిసి రావాలని సమ్మెను జయప్రదం చేయాలని పిలిపించారు.



# పైలెట్ ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

- ప్రభుత్వం ప్రారంభించిన పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణను రైతు వేదికలో ఏర్పాటు చేశారు.



**బజారత్నూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26 :** బజారత్నూర్ మండల కేంద్రంలో రైతు వేదిక లొ హైలెట్ ప్రాజెక్టు ఫిర్యాదుల పరిష్కార కేంద్రంలో భాగంగా. బజారత్నూర్ మండలంలోని గిరిజాయి గ్రామం లొని మేస్రం మీరాబాయి తండ్రి భీమ్రావు యొక్క పెండ్లి. గత సంవత్సరం జరిగినది. కానీవారికి అవగాహన లేక ఆన్లైన్ నందు నమోదు చేయలేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అరులు ఉన్న లబ్ధి పొందలేని బాధితులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు కానీ ఈ ప్రజావాణి పై అవగాహన లేకపోవడంతో లబ్ధి పొందలేకపోతున్నారు. కావున బజారత్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం హైలెట్ ప్రజావాణి ఫిర్యాదులు చేయగా. ఇప్పటివరకు చెక్కు వస్తలేదు అని ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. అప్పుడు తాసిల్దార్ దరఖాస్తులు పరిశీలించి మండల గిర్ధవ ర్ ఆన్లైన్ చేపించి. విచారణ చేసి ఆ యొక్క ఫైల్ ఫార్వర్డ్ చేయమని ఆదేశాలు ఇచ్చారు. గిర్దవార్ వెంటనే ఆ ఫైల్ ని మొత్తం పరిశీలించి ఫార్వర్డ్ చేశారు మరియు ఇతర దరఖాస్తులను కూడా పరిశీలించడం అయినది. ఈ కార్యక్రమంలో. స్పెషల్ ఆఫీసర్ డి,మోహన్ మండల్ తాసిల్దార్ కే శ్యాంసుందర్. ఎంపీడీవో. ఏవో. డిప్యూటీ తాసిల్దార్ హిరాలాల్. రామారాయి. ఆర్ ఐ నూర్ సింగ్. సీనియర్ అసిస్టెంట్ సాగర్ రెడ్డి మరియు ఇతర సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పనిచేయకుండా ప్రభుత్వ నిధుల స్వాహా

- కనిపించని నాణ్యత ప్రమాణాలు నాసిరకం నకిలీ వ్యవస్థ




**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ప్రభుత్వం జిల్లా అభివృద్ధికి ఆయా శాఖలకు నిధులు మంజూరు చేయగా వాటిని సక్రమంగా పూర్తి చేయకుండా నాసిరకం నాణ్యత లోపంతో పనులు పూర్తి చేయగా మరికొన్ని పనులు చేయకుండానే నిధులు సుహా చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తిన వైనం అసలు జిల్లాలో పలు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించని పనులకు సైతం బిల్లులు మంజూరుకు సహకరించిన అధికారులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు పనులు చేపట్టే వ్యక్తులు పనులకు సంబంధించిన పై వ్యక్తులకు అధికారులకు పర్సంటేజ్ లు అధికారులకు పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లిస్తూ ఉన్నారన్న ఆరోపణలు ఓ పక్క మరోపక్క ఉన్నత అధికారుల డ్రైవర్ అవినీతికి పాల్పడుతూ అభివృద్ధిని అమాంతం మింగేస్తున్న జిల్లా ఉన్నత అధికారుల మౌనం వెనుక మతాలాభేమిటి పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించాల్సిన అధికారులే అవినీతికి పాల్పడుతూ అభివృద్ధిని కుంటుపరుస్తున్న అధికారులపై చట్టపర చర్యలు చేపట్టి జిల్లా అభివృద్ధికి దోహద పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రస్తుత ప్రభుత్వం వెంటనే కొమరం భీం జిల్లాలో గల అవినీతిపరుల పై వెంటనే చర్యలు చేపడుతూ పలు గ్రామాల్లో అభివృద్ధి పని ల్లో పర్సెంటేజీలు పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నా స్థానికులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు




**సిర్పూర్(టి), ప్రజాజ్యోతీ ఏప్రిల్ 27 :** కొంరం భీమ్ జిల్లాలో గత రెండు రోజులుగా రవాణాశాఖ అధికారులు కోరాడ ఝులిపిస్తున్నారు. అధికారుల కన్ను కప్పి లారీలు అధిక లోడుతో రోడ్డుపైన గత కొంత కాలంగా తిరుగుతున్న ఎవ్వరూ పట్టించుకోలేదు జిల్లాలోని కొన్ని గ్రామాల ప్రజలు చాలా సార్లు అధికారులకు విన్నవించుకున్నారు గాని అధికారులలో అప్పుడు స్పందన కరువైంది. కాని గత రెండు రోజులుగా విరామ లేకుండా జిల్లా అధికారి డి.టి.ఓ రామచందర్ ఆదేశాలమేరకు ఆర్టిఓ మోహన్ శనివారం సిర్పూర్ (టి) నుండి మొదలుకొని చింతల మనేపల్లి వరకు వాహనాలు తనిఖీలు చేపట్టారు. అందులో ఒక టిప్పర్ లారీ సరైన పత్రాలు లేనందున కేసు నమోదు చేశారు. మిగితా వాహనాల పత్రాలను పర్మిట్ పత్రాలను వాహన పన్నుల పత్రాలను, భీమా పత్రాలను, ఇతర లైసెన్సులు లోపాల్ని గుర్తించి సంబధిత వాహనదారుల పత్రాలను పరిశీలించారు. టిప్పర్ లారీల్లో ఓవర్ లోడుతో వాహనాలు నడిపినట్లయితే సరైన పత్రాలు లేకుంటే ఎంతటి వారికైన చర్యలు తప్పవని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఎవరి ఎవరికి

- లబ్ధిదారులకు గ్రామ అధికారి, ఎంపీడీవో ఇవ్వడం లేదంటున్న గ్రామస్తులు
- అసలు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందేనా
- ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు ఎవరు

**అలంపూర్ డివిజన్(ప్రజాజ్యోతి) ఏప్రిల్ 26:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే అధికారులు మాత్రం ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం, గోపాల్ దిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 66 ఇండ్లు మంజూరు కాగా అందులో ఇద్దరు ముగ్గురు స్థలాలు లేకపోవడంతో కట్టుకోలేకపోయారు అయితే గ్రామంలో ఉన్న ప్రజలు ఆవేదన చెందుతూ ఉన్నారు. "ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారులైన వ్యక్తులకు ఇవ్వకుండగా కాలం గడుపుతున్న గ్రామ అధికారి ఎంపిడిఓ. లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎవరికి ఇస్తారు అంటే వాళ్లకు అనుకూలతగా ఉన్నటువంటి వారికి మంజూరు చేయడం జరుగుతుంది,అధికారులకు సహకరించినటువంటి వారికి మాత్రమే అన్నప్పుడే అర్థం చేసుకోవాలి.ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలి అని ప్రభుత్వం మంజూరు చేస్తే అలాంటిది మంజూరైనటువంటి లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదు కాంచనం పెడితేనే పని అవుతది లేకపోతే లేదు.కలెక్టర్ చెప్పిన కాదు మినిస్టర్ చెప్పిన కాదు లబ్ధిదారులు గట్టిగా అడుగుతే మా చేతుల ఏం లేదు ప్రభుత్వం చేతిలో ఉంది అని చేతులు ఎత్తేస్తున్నారు. అధికారులకు అనుకూలగా ఉన్నటువంటి వారికి మాత్రమే బిల్లు శాంక్షన్ చేయడం జరుగుతుంది. ఇలాంటి అధికారుల మీద పై అధికారులు చర్యలు తీసుకోవాలి.ఎందుకంటే గ్రామంలో ఎవరికి ఇండ్లు ఉన్నాయి ఎవరికి లేవు ఎవరు లబ్ధిదారులు అనేది స్పష్టంగా తెలుసుకొని ఇవ్వాలి లబ్ధిదారులైనటువంటి వారికి ప్రతి ఒక్కరికి ఇవ్వాలి కదా మరి ఎందుకు ఇవ్వడం లేదు అని గ్రామస్తులు ప్రశ్నిస్తూ ఉన్నారు.ఇటు విషయంపై కలెక్టర్ చర్యలు తీసుకోకపోతే సెక్రటేరియకు వెళ్తామని ఆవేదన చెందుతూ గ్రామస్తులు తెలుపుతున్నారు.

## రైతుల దీర్ఘకాల సమస్యలు
# తీర్చడానికి"భూభారతి"చట్టం వచ్చింది

- జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ప్రతినిధి):** భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలను జిల్లా స్థాయిలోనే పరిష్కరించబడేలా సరికొత్త వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శనివారం గట్టు మండలంలోని ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్ర భుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు.కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్,నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు,వారసత్వ భూములు, సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు.మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు.భూ సమస్యలపై రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని,ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరిస్తారని తెలిపారు.ధరణి వ్యవస్థలో భూ హక్కులపై తలెత్తే వివాదాలకు అప్పీల్ అవకాశం లేక నేరుగా సివిల్ కోర్ట్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు భూభారతి చట్టం - 2025 ద్వారా రైతులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ,ఆర్డీఓ నుండి కలెక్టర్,కలెక్టర్ నుండి ల్యాండ్ ట్రిబ్యునల్ వరకు అధికారపరమైన అప్పీల్ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు.భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.గట్టు మండలంలో జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు వచ్చినప్పటికీ, వాటిలో 90 శాతం సమస్యలను పరిష్కరించామని, మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగిస్తున్నామని అన్నారు.గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమించనుందని తెలిపారు.అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. భూసమస్యల పరి ష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం గురించి ప్రతి రైతు తెలుసుకోని,సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గట్టు తహసీల్దార్ సలీముద్దీన్, ఎంపీడీఓ చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించాలి

- వచ్చేఏడాది నాటికి హజ్ హౌస్ నిర్మిస్తాం - సెక్యులర్ భావం కలిగిన పార్టీ కాంగ్రెస్
- ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి





**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పవిత్ర హజ్ యాత్రకు నాగర్ కర్నూల్ జిల్లా నుంచి వెళ్తున్న భక్తులు దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అల్లాతో ప్రార్థించాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ అధ్యక్షతన హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు టీకాలు, శిక్షణ శిబిరాన్ని శనివారం స్థానిక రూబీ గార్డెన్ లో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర హజ్ యాత్రకు క్షేమంగా వెళ్లి రావాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసే భావం కలిగిందన్నారు. పవిత్ర హజ్ యాత్రలో నిష్టతో పాల్గొనాలని ఆయన కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో హజ్ యాత్రికుల సౌకర్యార్థం వచ్చే ఏడాది నాటికి హజ్ సొసైటీ భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రపోజల్స్ పంపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరు కావలసి ఉండగా హైదరాబాద్ లో రాహుల్ గాంధీ పర్యటన ఉండడంతో రాలేదని అన్నారు. ఎమ్మెల్యే సారధ్యంలో హజ్ హౌస్ నిర్మాణాన్ని చేపడతామని ఆయన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే వారు కచ్చితంగా టీకాలు వేసుకోవాలి అన్నారు. టీకాలు తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఆవశ్యకత ఆరోగ్య సమస్యల సమస్యలపై వివరించారు. ఆధ్యాత్మిక గురువులు హజ్ యాత్ర కు శిక్షణను అందించారు.హజ్ యాత్ర లో చేపట్టాల్సిన నియమ న స్టలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ వెంకట దాస్, ముస్లిం మత పెద్దలు, హజ్ సొసైటీ సభ్యులు, ముస్లిం సంఘాల బాధ్యులు మహ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ సాదిఖ్ పాషా, షేఖ్ యాకూబ్ బావాజీర్, జామా మస్జిద్ ఇమామ్ అబ్దుల్ హక్, పీ,అబ్దుల్లా ఖాన్, హాఫీజ్ మహబూబ్ అలీ, షంషీర్ ఖాన్, ఫయాజ్ ఖాన్, మహమ్మద్ మసూద్, మహమ్మద్ యూసుఫ్ గిలిమీ,మౌలాపీరా,సలీం, మహమ్మద్ ఎజాస్, షేక్ నూరుల్ హక్,మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రూబీ గార్డెన్ అధినేత మహమ్మద్ ముస్తాక్ అహ్మద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవినాయక్, డాక్టర్ వాణి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అక్బర్ నూరాని, డాక్టర్ నవీన్, డాక్టర్ నీరజ్ కుమార్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మహమ్మద్ ఫసి,హజ్ ఇన్స్ట్రక్టర్ మహబూబ్ పాషా, మాజీ ఎంపీపీ కోటయ్య యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు లతోపాటు ముస్లిం సంఘాల బాధ్యులు హజ్ యాత్రికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఓల్టేజ్ సమస్యలకు ఇక చెక్

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్నగర్ (ప్రజా జ్యోతి) బ్యూరో ఏప్రిల్ 26** ఓల్టేజ్ సమస్యలు ఇక ఉండవని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల దగ్గర 3.29 కోట్ల రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం ఆయన భూమి పూజ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న లో ఓల్టేజ్ సమస్యల వలన విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అందుకే వారి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ నూతనంగా 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. చుట్టుప్రక్కల గ్రామాలకు కూడా ఈ యొక్క విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో లో ఓల్టేజ్ సమస్యలు తొలగిపోనున్నాయని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, విద్యుత్ ఎస్ ఇ పివి రమేష్, నాయకులు బుద్ధారం సుధాకర్ రెడ్డి, రామాంజనేయులు, అంజద్, ఖాజా పాషా, చిన్న, జేసిఆర్, ప్రశాంత్, ప్రవీణ్ కుమార్, అధికారులు డిఇ లక్ష్మణ్ ఎడి మద్దిలేటి, ఎఇ నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




**గద్వాల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్యా, మెరుగైన మౌలిక వసతులు అందించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అంగన్వాడీ టీచర్‌లకు ఆదేశించారు.శనివారం గట్టు మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు,బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.అక్కడ ఉన్న పిల్లల బరువు,ఎత్తులను పరిశీలించి,మొబైల్ యాప్‌ను చెక్ చేశారు.పిల్లల పెరుగుదల పర్యవేక్షణను క్రమంగా చేపట్టి ఖచ్చితమైన ఎత్తులు,బరువులు యాప్ లో నమోదు చేయాలని అంగన్‌వాడీ టీచర్‌ను ఆదేశించారు. పిల్లలను ఆంగ్లం అక్షరమాల,తెలుగు వర్ణమాలపై ప్రశ్నించారు.పిల్లలు బాగా చెప్పారు, వారి పునాది మరింత బలపడేందుకు ఇంకా మెరుగుపరచాలని అన్నారు.పోషన్ ట్రాకర్, ఎన్.హెచ్.టీ.ఎస్ యాప్‌లలో ఎప్పుడూ డేటాను అప్‌డేట్ చేసి,సరిగ్గా ఉండేలా చూసుకోవాలని అన్నారు.గర్భిణుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా,నాణ్యమైన పౌష్టికాహారం,మెరుగైన మౌలిక వసతులు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, అస్పిరేషన్ బ్లాక్ ఫెల్లో అఫ్జల్ అంగన్ వాడి టీచర్ వెంకట్రావమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## భూమికి సంబంధించిన
# అన్ని సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 26** అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలన్నదే లక్ష్యం జూన్ నెలలో గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు భూమికి సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా లభిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగరపాలక పరిధి లోని యుబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం నాడు నిర్వహించారు. ఈ భూ భారతి అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ముఖ్య అతిథిగా హాజరైనారు అనంతరం ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. మనందరికీ అన్నం పెట్టే రైతన్నను రాజు చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని స్పష్టం చేశారు. భూ భారతి చట్టం తో రికార్డుల్లో చిన్న చిన్న ఇబ్బందులు, పొరపాట్లు ఉన్నా, విస్తీర్ణంలో గాని, తమ పేరులో గాని, వారసత్వం విషయంలో గాని ఏవైనా ఇబ్బందులు ఉంటే తహసీల్దార్ ఆఫీస్ కు పోయి సరి చేసుకోవచ్చు అని ఆయన సూచించారు. ధరణి వల్ల తప్పులు జరిగాయని, అందుకే మళ్ళీ ఎట్టి పరిస్థితుల్లోనూ రైతు నష్టపోరాదని 14 నెలలు శ్రమించి, రైతులకు మేలు చేసే విధంగా భూ భారతి చట్టం తెచ్చామని ఆయన స్పష్టం చేశారు. భూ భారతి చట్టం గురించి ప్రతి ఒక్కరికి బాధ్యత తీసుకొని గ్రామాల్లో వివరించాలని ఆయన చెప్పారు. సన్న వడ్లు పండించాలని రైతులకు నాడు కోరగా 60% మంది రైతులు పండించారని, అలా సన్న వడ్లు పండించిన వారికి బోనస్ కింద ప్రతి రైతుకు 20 వేల నుంచి 40 వేల రూపాయలు అదనంగా వాళ్ళకు వాళ్ళ అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సారి 90% రైతులు సన్న వడ్లు పండిస్తున్నారని ఆయన చెప్పారు. రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

## కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఎలాంటి అక్రమాలు జరగలేదు

- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాం
- లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు

**మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 26** ఉమ్మడి గండీడ్ మహమ్మదాబాద్. మండలంలో కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఎలాంటి అక్రమాలు జరగలేదని విద్యార్థులకుహామెనూ ప్రకారము భోజనం అందిస్తున్నామని ప్రిన్సిపాల్‌హా లక్ష్మీ బాయి తెలిపారు. కొందరు నా మీద లేనిపోనివి చెప్పి మానసికంగా దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. కేజీబీవీ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న టీచర్స్ అందరూ సమన్వయం పాటించి విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకుంటున్నామని వారు తెలిపారు. కొందరు లేనిపోని సృష్టించి తప్పుడు సమాచారం సేకరించి ప్రచురించడం సరికాదని వారు తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో సుమారుగా 404 విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం కేటాయించిన ఆర్వో ప్రకారము భోజనం వడ్డిస్తున్నామని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎప్పుడు తప్పుడు పనులు చేయలేదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ రైతు భూ భారతి చట్టంపై
# అవగాహన పెంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్26:** నారాయణపేట జిల్లాలోని ప్రతీ రైతు భూ భారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని,అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.భూ భారతి ద్వారా రైతులకు వారి భూములపై అన్ని రకాల హక్కులు కల్పించబడతాయని ఆమె చెప్పారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం జిల్లాలోని కొత్తపల్లి,గుండుమాల్ మండల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి జనవరిలో రూపొందించగా, ఈ నెల 14 న సీఎం రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలులోకి తెచ్చారని,కేవలం మూడు నెలల లోపే రూల్స్ ను కూడా తీసుకువచ్చారని ఆమె తెలిపారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లా లోని ప్రతి మండల కేంద్రంలో కొత్త చట్టం పై రైతులకు అవగాహన కల్పించేందుకు గత పది రోజులుగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సదస్సులను ఏర్పాటుచేసి కొత్త చట్టం గురించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలను పరిష్కరించడమే కాకుండా,వారికి భూధార్ కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. ధరణిలో అధికారులకు అధికారాలను తొలగించడం వల్ల భూ సమస్యల పరిష్కారం నిమిత్తం రైతులు, సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూ భారతిలో అలాంటి అవసరం లేదని తెలిపారు. కింది స్థాయి అధికారుల వద్ద పొరపాట్లు జరిగితే లేదా పని కాకపోయినా పై స్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం కొత్త చట్టం లో ఉందన్నారు.ధరణిలో లేని అనేక వెసులుబాట్లు భూ భారతి చట్టంలో ఉన్నాయన్నారు .చట్టంలో మోకపై ఉన్న రైతులకు హక్కు ఉండాలన్నదే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఆయా సదస్సులలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి సింగిల్ మెంట్ అధ్యక్షులు భీమ్ రెడ్డి, కొత్తపల్లి,గుండుమల్ తహసిల్దారులు జయరాములు,భాస్కర స్వామి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఏవో రేష్మా రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ
# ఇల్లు ఎంపిక చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఏప్రిల్26:** ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టర్ జిల్లాలోని కొత్త పల్లి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామానికి చెందిన కొండన్న అనే దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి ఇంటి పరిస్థితిని చూశారు. ఇంటి పై కప్పు బండ రాళ్ళతో ఉందని హౌసింగ్ శాఖ ఏఈ నిర్ధారించగా, మిగతా వివరాలను పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అయితే ఇండ్ల పథకానికి మహిళా పేరుతోనే దరఖాస్తు చేయాల్సి ఉండేదని హౌసింగ్ అధికారి తెలిపారు. ంటి పై కప్పు బండ రాళ్ళతో ఉందని హౌసింగ్ శాఖ ఏఈ నిర్ధారించగా, మిగతా వివరాలను పూర్తిగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అయితే ఇండ్ల పథకానికి మహిళా పేరుతోనే దరఖాస్తు చేయాల్సి ఉండేదని హౌసింగ్ అధికారి తెలిపారు. కొండన్న కు బదులుగా ఆయన భార్య పేరిట ఇల్లు వచ్చేలా చూడాలని గ్రామ మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, తహసిల్దార్ జయ రాములు, రెవెన్యూ అధికారులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలు ట్రాఫిక్ పోలీసులు లాగా పనిచేసి సభను విజయవంతం చేద్దాం..

**మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు సభను పరిశీలించిన తన్నీరు హరీష్ రావు..**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సభా పరిశీలనకు విచ్చేసిన హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి కౌశిక్ రెడ్డి మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాజీ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరెస్ ప్రవీణ్ కుమార్ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ప్రెస్ మీట్లో పాల్గొని ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బిఆర్ఎస్. బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ రైతుల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టింది కెసిఆర్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇచ్చింది కెసిఆర్ కల్యాణ లక్ష్మి పథకం ఇచ్చింది కేసీఆర్ ఇప్పుడున్న ప్రభుత్వం పెండ్లైపిల్లలు పుట్టిన కళ్యాణ లక్ష్మి పథకం రావట్లేదని ఆందోళన చెందుతున్నారు మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయి.కొత్త పథకాలు దేవుడు ఎరుగు ఉన్న పథకాలనే అమలు చేయలేకపోతున్న అసమర్థుల ప్రభుత్వం అన్నారు కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారం చేపట్టింది 100 రోజుల్లో పథకాలు అన్ని అమలు చేస్తామని దొంగ హామీలు ఇచ్చి 15 నెలలు



గడిచినా కూడా అమలు చేయకుండా మొద్దు నిద్ర పోతుందని ధ్వజమెత్తారు.కొన్ని పథకాలు అరకొర అమలు చేసి చేతులు దులుపుకుందని అన్నారు కాంగ్రెస్ మాటల ప్రభుత్వంగా మారింది చేతల ప్రభుత్వం కాదు ఈ గులాబీ పండుగకు రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలిరావాలని కోరుతున్నాను లక్షలాదిమంది రాబోతున్న ఈ సభకు అన్ని వసతులు ఏర్పాటు చేశాము ఆరు నూరైనా నూరు ఆరైనా మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. వాలంటీర్లు క్రమశిక్షణతో ట్రాఫిక్ గ్జామ్ కాకుండా చూసుకోవాలి అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశాము మహిళలకు పురుషులకు టాయిలెట్ సౌకర్యం ఎమర్జెన్సీ తాత్కాలిక అంబులెన్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా రజతోత్సవ సభను విజయవంతం చేయాల్సిందిగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత కేసిఆర్ కి దక్కింది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు మన కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగెడ మహేందర్, యేల్తూరి స్వామి, తంగేడ నగేష్,తంగెడ శాలిని, శ్రీపతి రమాదేవి,కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గోడిశాల వినయ్ గౌడ్, జూపాక జడ్సన్, సాతూరి శంకర్,మదార్, గోడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య,సాతూరి చంద్రమౌళి, కుర్ర సాంబమూర్తి గౌడ్, వేముల సమ్మయ్య, ప్రేమ్ సాగర్ రావు,వేముల శ్రీనివాస్, కోరే రాజ్ కుమార్,దేవేందర్ రావు, ప్రహల్లాద రావు, బాబురావు,డుకిరే రాజేశ్వర్ రావు,శివాజీ, సతీష్, బోయినపల్లి రాజేశ్వరరావు, తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, రాజేశ్వరరావు, ఎంకె యాదవ్, బోల్ల శీను, అంబాల రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్,ఉట్కూరి కార్తీక్, పాటి భగవాన్ గౌడ్, నవీన్ రావు, వంగ సతీష్, కిరణ్ గౌడ్, కొంగ ప్రవీణ్, డెంగు రమేష్,బొంకురి కార్తీక్,నవీన్ సందెల నరేష్,అనిల్, మురళి, మహిళ నాయకులు మునిగడప లావణ్య, బొంకురి రజిత,తంగెడ అనిత,మేరీ, కృష్ణవేణి, భాగ్య, రమ, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు డ్యూటీ కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్షా సమావేశం



**సమీక్ష నిర్వహించిన ములుగు జిల్లా ఎస్పీ శబరిష్**



**ములుగు జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో కోర్టు డ్యూటీ,కోర్ట్ లైజనింగ్ అధికారులతో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ శనివారం సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయ స్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. అలాగే కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించ డంలో బాధ్యతాయుతంగా వ్యవహరించా ల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి కేసులో సాక్షులకు విధిగా సమన్లు అందచేసి కోర్టుకు హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో కో–ఆర్డినేషన్‌తో ఉంటూ కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వారంట్లను అమలుచేసి అనుమానితులను నేరస్తులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయ స్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎడిసిఆర్ బి లాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగేలాగా చేయ డమే పోలీసుల ప్రధాన బాధ్యతని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఆర్ బి డిఎస్పీ కిషోర్ కుమార్,డిసిఆర్ బి ఎస్సైలు జగదీష్,ఐటి సెల్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, సంధ్య, కోర్టుల లైసన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, ట్రైనీ ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ



- రజతోత్సవ సభ ఏర్పాటుతో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు. గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.
- ఉసిల్ల గుంపోలే లక్షలాదిగా తరలి రావాలి.
- బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలి.
- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,
- బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** ప్రపంచం గర్వించేలా ఎల్కతుర్తి లో ఈ నెల 27 న 25 వసంతాల రజతోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందనీ,సభకు బి ఆర్ ఎస్ శ్రేణులు చీమల దండుల తరలి రావాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రజతోత్సవ సభకు తరలి రావాలని కోరుతూ శనివారం మండలంలోని మైలారం గ్రామం నుండి బైక్, కారు ర్యాలి ప్రారంభించి మండలం లోని 41 గ్రామాలలో(అన్ని గ్రామాల)లో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభతో అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని అన్నారు. రాష్ట్రంలో నియంత పాలనా కొనసాగుతుందని అన్నారు. అనాటి కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని అన్నారు.ప్రస్తుతం ప్రజలు అందరూ అందరూ కేసీఆర్ వైపు చూస్తున్నారని అన్నారు. కని విని ఎరుగని రీతిలో రజతోత్సవ సభకు మండలం నుండి అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు, మహిళలు స్వచ్ఛందంగా తరలి వచ్చి జయప్రదం చేయాలని అన్నారు. ఈ సభతో రాష్ట్రంలో పెను మార్పులు సంభవించబోతున్నాయని అన్నారు.త్వరలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్, మాజీ ఎంపీపీ జీనుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,పూస మధు, తాళ్ళపల్లి సంతోష్ గౌడ్,ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి,కర్ర రవీందర్ రెడ్డి,గారే నర్సయ్.

# అర్హులైన ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**







**ఖానాపూర్, నర్సంపేటలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్**

**నర్సంపేట, 26 ఏప్రిల్, ప్రజాజ్యోతి :** నర్సంపేట మునిసిపల్ పరిధిలో ఖానాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా కొనసాగుతున్న రెండో దఫా గృహాల నిర్మాణాల కోసం లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పరిశీలించారు.ఇళ్ల నమోదు చేసిన సమాచారాన్ని (డేటా), భౌతికంగా పరిశీలించారు. ఇళ్ల కేటాయింపుకు అరులేనా కదా అన్న విషయాన్ని డేటా ఆధారంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు నిర్వహిస్తున్న సర్వే విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధల మేరకు అర్హుల గుర్తింపు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతో జరగాలన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు నియమించిన ప్రత్యేక అధికారి జాగ్రతతో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. ఈనెల 30 వరకు అర్హతల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. భూమి విస్తీర్ణం 60 గజాలకు మించకూడదని అన్నారు. గతంలో బేస్మెంట్, పిల్లర్స్ కట్టిన వారు ఇందిరమ్మ పథకానికి అరులుకారనే విషయాన్ని గుర్తించాలనీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నకు ఎంపికైనవారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ప్రొసీడింగ్స్ అందిన తర్వాతే నూతన ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకుని ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, హౌసింగ్ ప్రాజెక్ట్ అధికారి గణపతి, నర్సంపేట మునిసిపల్ కమిషనర్ జోనా, ప్రత్యేక అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తక్కల్లపల్లి రవీందర్ రావు**



**నర్సంపేట, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో ఎంఏసిఎస్‌కి చెందిన కాకతీయ రైతు సంఘం మరియు అయోధ్యనగర్ గ్రామంలో ఎం ఏ సి ఎస్ అయోధ్య నగర్ రైతు సంఘుల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రవీందర్ రావు ఈ సందర్భంగా తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ... రైతులు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాల్సిన అవసరం ఉందని,అందుకే తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు క్వింటాకు 2320 రూపాయల గిట్టుబాటు ధరను చెల్లిస్తోందని, దానితో పాటు ఒక క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తోందని అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని స్థానిక సంఘాల ద్వారా ఏర్పాటు చేయబడిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని, అలాగే ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను పొందాలని కోరారు. తెలంగాణలో రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని, అందుకే రాష్ట్రం లోని రైతులందరికీ 2లక్షల లోపు ఉన్న ఋణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని, రైతులందరూ అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధన ప్రకారం తేమ శాతం, తాలు, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో అశోకనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ గౌడ్ ఏఎంసి డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపనిఅయోధ్య నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్ మాజీ వార్డ్ మెంబర్ పొనుగోటి ప్రవీణ్ రావు బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య కదులు సమ్మయ్య బొంపల్లి అనిల్ రావు పెండ్లి కొంతం రాజు సీనియర్ నాయకులు ఇరుకు ప్రభాకర్ రావు ఇరుకు సాగర్ రావు %రీబీ% సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునీందర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొడ్ల మురళి గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బండి సంజీవ బుర్ర మురళి బానోత్ మల్లేష్ బానోతు విజయ్ అలవాల రమేష్ వివిధ పార్టీల నేతలు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు కేటాయించాలి..

**– తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ చైర్మన్ కనకం కుమారస్వామి.**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమములో ఉద్యమం సమయంలో ఎన్నో కేసులు అయి జైలల్లో వున్నా వారికి తెలంగాణ రాష్ట్రము సాధించుకోని 11 సంవత్సరాలు గడిచిన ఉద్యమ కారులకు 250 చదరపు అడుగుల ఇంటి స్థలం కేటాహించలేదు. శనివారం రోజునా విలేకరుల సమావేశంలో ఉద్యమ సమయంలో భార్య పిల్లలను వదిలి ఉద్యమం లో పాల్గొని మహిళలు, పౌరులు పాల్గొని జైలుకు వెళ్ళినారు. ఎన్నో బాధలు పడ్డారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పాటులో తెలంగాణ ఉద్యమ కారుల పాత్ర పెద్దది. ఉద్యమ కారులకోసం కొట్లాడుతున్నాము.తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు అయ్యాక ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు 250 చదరపు అడుగులు ఇస్తానని ఈ రోజు వరకు ఎ ఒక్కరికి ఇవ్వలేదు. నేడు జరిగే బి ఆర్ ఎస్ సభలోతెలంగాణ ఉద్యమ కారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం కొంచమన్న కరిగి ఇస్తుందో అన్న చిన్న ఆశ. సభలో కెసిఆర్ మాట్లాడకపోతే మళ్ళీ ఎలక్షన్స్ లొ మళ్ళీ బొంద పెడ్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ మేనిఫెస్టో లొ పెట్టిన విదంగా ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఎల్కతుర్తి మండల కో ఆర్డినేటర్ గా నిమ్మల మనోహర్ ను నియమించినట్టు తెలిపారు. జైలు కెళ్ళినా ఉద్యమ కారులను శాలువాతో సన్మానిచ్చారు. ఈ కార్యక్రమం లొ వివిధ మండలాల అధ్యక్షులు మాదాసు శ్రీనివాస్, మోటం సంపత్, అయిలేని సంజీవ రెడ్డి, భూమా సదానందం ఉద్యమ కారులు పుట్ట ప్రతాప్,వజ్రమ్మ, సత్తమ్మ, రమేష్, మర్రిశ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, మేకల రాజయ్య,పల్లె సమ్మక్క, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి నూతన చట్టం దేశానికే ఆదర్శంగా నిలువ బోతుంది..

**– పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి**



**దామెర, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** భూ భారతి నూతన చట్టం దేశానికే ఆదర్శంగా నిలువ బోతుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్లో తహసీల్దార్ జ్యోతివరలక్ష్మిదేవి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, మాట్లాడుతూ.. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే భూభారతి చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ..; రైతుకు అండగా ఉండేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లేందుకు ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భూ భారతి చట్టంలో రెవెన్యూ యంత్రాంగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు రైతుల నుండి వారి భూమి సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అట్టి భూ సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకోవాలో తహసీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డివో నారాయణ, మండల ప్రత్యేక అధికారి రాపెల్లి బాలరాజు, ఎంపీడీఓ గుమ్మడి కల్పన, ఏడీఏ వి.రవీందర్, కాంగ్రెస్ నాయకులు మన్నెం ప్రకాష్ రెడ్డి, గుడిపాటి శ్రీధర్ రెడ్డి, బీరం సుధాకర్ రెడ్డి; పోలేపాక శ్రీనివాస్ సదిరం పోచయ్య, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో ఆకస్మిక తనిఖీ : కలెక్టర్





**నర్సంపేట, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** నర్సంపేట మండలంలోని కమలాపురం, దాసరిపల్లి, ఖనాపురం మండలంలోని అంగన్వాడి సెంటర్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడమైనది. తనిఖీలో అంగన్వాడి సెంటర్లలలో చేపట్టిన అభివృద్ధి పనులైన మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మత్తుల పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా 15 అంగన్వాడీ సెంటర్లలో మరమత్తులు, 120 అంగన్వాడి సెంటర్లలో మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణ పరిశీలించి అంగన్వాడీ టీచర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భనలో జడ్పీ సీఈఓ,నర్సంపేట ఆర్డీవో, జిల్లా సంక్షేమ అధికారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే 139వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి




**కొత్తగూడ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** ఐ ఎఫ్ టి యు అనుబంధ ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్, ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న కొత్తగూడ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ స్థానిక కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు మండల ముఖ్య కార్యకర్తలు సమావేశం కల్తీ రమణయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వెంకన్న ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ ఉద్యోగ, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధాని గా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కార్మిక వర్గాన్ని కట్టుబా నిసలుగా మార్చే లక్ష్యంతో నాలుగు లేబర్ కోడ్ లు తెచ్చార ని,ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు తెగనమ్మి వేస్తున్నారని, అదానీ, అంబానీలకు అమ్మకానికి పెట్టారని,దేశ ప్రజల సొత్తు అయిన వనరులను సంపదలను 5 ఏండ్లు అధికారంలో ఉండే బిజెపి ఆర్ఎస్ఎస్ లు దేశ ప్రయోజనాలకు కాకుండా ఒకరిద్దరు మోడీషా బినామీదా రులకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నారని కార్మిక వ్యతిరేక,ప్రజావ్యతిరేక,దేశ ద్రోహకర విధానాలను చేపట్టిన బిజెపి ఆర్ఎస్ఎస్ లకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక వర్గానికి 139 మేడే సందర్భంగా ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ పిలుపు ఇచ్చిందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను 26వేల రూపాయలు పెంచాలని, ఆటో, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,.ప్రపంచ కార్మిక పోరాట దినోత్సవంను విజయవంతం చేయాలని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడే అమరులను స్మరించుకొని వారి త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని కార్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాజమల్లు, ఇరుప శ్రీనివాస్,ఐలబోయిన నరేష్, రమణయ్య, సతీష్,సమ్మక్క, వెంకటమ్మ, రమ, తదితరులు పాల్గొన్నారు.

# 139వ మేడే వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**వరంగల్ తూర్పు ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :** ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ వరంగల్ జిల్లా లోని సికేఎం హాస్పిటల్‌లో నేడు 139వ మేడే వాల్ పోస్టర్ ను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ ఆవిష్కరణ చేయడం ఈ కార్యక్రమం లో హాస్పిటల్ ప్రధాన కార్యదర్శి నాగవెల్లి సురేష్, సక్కుబాయ్, సులోచన, రజిత, వీరన్న, రవీందర్, వాణి, పద్మలత, దేవేందర్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..!

**– శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివసాంబరాజు(గురూజీ)**

**– శనిత్రయోదశి మాసశివరాత్రి రెండు కలిసి రావడం మహావిశేషం..**







**వరంగల్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో శ్రీ శివశక్తి పీఠం శివ సామ్రాజ్ యాదవ పాదనాచార్య శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది. శనివారం రోజున శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం నల్లబెల్లి మండలం మేడపల్లి(రాంపూర్), శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్,శ్రీ శివసాంబరాజు గురూజీ(యాదవ పాదాచార్య, శివలింగ మఠం)ఆధ్వర్యంలో శని త్రయోదశి మాసశివరాత్రి రెండు కలిసి రావడం మహావిశేషమని శివాలయంలో శివుడికి రుద్రాభిషేకం శని భగవానునికి తైలాభిషేకం నల్ల నువ్వులతో అభిషేకము చేయడం జరిగింది.అదేవిధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొలువై ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయస్వామికి పంచామృతభిషేకం చందనభిషేకం మహారతి శివాలయంలో ప్రత్యేకమైన పూజలు హోమాలు ఘనంగా నిర్వహించారు.

## తుంగతుర్తి మండలం లో సన్నవడ్ల కోలుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

**ఆదర్శ రైతుల రాష్ట్ర అధ్యక్షులు కసరబోయిన లింగయ్య యాదవ్**



తుంగతుర్తి, ఏప్రిల్ 26,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల కేంద్రంలో ఏదో ఒక గ్రామంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆదర్శ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరబోయిన లింగయ్య యాదవ్ కోరారు. శనివారం అయినా విలేకరులతో మాట్లాడుతూ... తుంగతుర్తి మండలం లో సన్న వడ్ల కొనుగొలు కేంద్రం లేకపోవడం మూలంగా సన్న వడ్లు పండించిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒక పక్క ప్రభుత్వం సన్న వడ్లు పండించండి బోనస్ ఇస్తామని పేర్కొంటూ మరోపక్క తుంగతుర్తి మండలం లో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు. మండలంలో సన్న ఒడ్లు పండించిన రైతులు పక్క మండలమైన మద్దిరాల కేంద్రానికి తీసుకువెళ్లటం అనేది రైతులకు చాలా వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని అన్నారు.దాదాపు 20 కిలోమీటర్లు మద్దిరాలకు వెళ్లడం అక్కడ పండించిన వడ్లను తూర్పాల పట్టడం మ్యాచర్ వచ్చేంతవరకు ఎండబెట్టడం చాలా సమస్యలతో కూడుకున్న పని కాబట్టి అధికారులు దీనిపై సత్వరమే స్పందించి తుంగతుర్తి మండలం లో రావులపల్లి, వెంపటి, గొట్టిపర్తి ఎన కుంట తండా, మానాపురం, తూర్పుగూడెం ఈ విలేజ్ మధ్యలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మేడే వాడ వాడల ఘనంగా నిర్వహించాలి: సిఐటియు

నాంపల్లి, ఏప్రిల్,26(ప్రజా జ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా నాంపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఎర్రజెండాలు ఎగురవేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు.శనివారం సిఐటియు కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం




కామ్రేడ్ అండాలు అధ్యక్షతన జరిగింది.వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం, కార్మిక హక్కుల కోసం జరిగిన మహత్తరమైన పోరాటం అమరవీరుల స్ఫూర్తితో అవతరించిన ఎర్రజెండా ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు.రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సమావేశానంతరం మేడే కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్మికులు గణేష్, మరియమ్మ, కవిత, సునీత, యాదమ్మ, నీలిమ ,లక్ష్మణ్ ,స్వామి, వెంకటేష్ రవి రాములమ్మ సులోచన, ఈరమ్మ, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతుంది: తహశీల్దార్

- **ప్రజాజ్యోతి ముఖాముఖిలో తహశీల్దార్ దేవసింగ్ వెల్లడి..**
- **మండలంలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**
- **ప్రతి వడ్ల గింజను కొంటాం..**
- **త్వరలో కొత్త రేషన్ కార్డుల అందజేత**
- **భూ సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం**

నాంపల్లి,ఏప్రిల్ ,26(ప్రజా జ్యోతి): మండలంలోనీ నాలుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు గట్లమల్లేపల్లిలో రైతు



సమన్వయ సంఘం, పెద్దాపురంలో ఐకెపి సెంటర్, చిట్టెంపాడులో వ్యవసాయ శాఖ అనుబంధంగా ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో సన్నరకం దాన్యం కొనుగోలు కేంద్రం, నాంపల్లి పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నట్లు నాంపల్లి తహశీల్దార్ గూగులోత్ దేవసింగ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖిలో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యలను శుక్రవారం సాయంత్రం పై అధికారులతో మాట్లాడినట్లు వాటిని పరిష్కరిస్తూ ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుతుందన్నారు.సన్న రకం ధాన్యం తక్కువ మోతాదులో కొనుగోలు చేస్తున్నారనీ తాసిల్దార్ నీ వివరణ కోరగా... అధిక ఉష్ణోగ్రత మూలంగా సన్న రకం వరి ధాన్యం మిల్లులో నూకలు ఎక్కువగా అవుతున్నట్లు మిల్లర్లు నష్టపోతున్నామని మిల్లర్లు అంటున్నారని...అందుకు అధికారులతో మాట్లాడమని సన్న రకం కూడా కొనుగోలు వేగవంతంగా నడుస్తున్నాయనీ అన్నారు. ప్రతి వడ్ల గింజలు కొనుగోలు చేస్తామని, క్వింట సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలన్నారు. రైతులు మధ్యవర్తి దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అలాగే ప్రజాపాలన, గ్రామ సభలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ప్రభుత్వం యాప్ లో లబ్ధిదారుల పేర్లు డేటా పంపిస్తున్నట్లు దాని ప్రకారం ప్రతి రేషన్ షాపుకు ఒక అధికారిని నియమించి ప్రతి గ్రామంలో ఇంటింటికి పంపించి రేషన్ కార్డులకు అర్హులా..! కాదా... అని ఎంక్వయిరీ చేస్తున్నట్లు, ఈ ప్రక్రియ గత వారం రోజుల నుంచి గ్రామాల్లో దిగ్విజయంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు. అనంతరం నిజమైన లబ్ధిదారుల వివరాలను ఆయా రేషన్ షాపులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా ప్రజా పాలనలో దరఖాస్తు చేయనివారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఏప్రిల్ 24 న భూభారతి చట్టంపై మండల కేంద్రంలో మండల స్థాయి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, చండూర్ ఆర్డీవో శ్రీమతి శ్రీదేవి హాజరైన సంగతి తెలిసిందే ...అదేవిదంగా విజయవంతంగా జరిగినట్లు తెలిపారు.ధరణిలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు భూ భారతి చట్టం చక్కని అవకాశం అని అన్నారు. భూ సమస్యలు స్థానిక ఆర్డిఓ కి దరఖాస్తు పెట్టుకోవాలని సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు.

# ఎల్ సికి సాంకేతికత!

### విద్యుత్ ప్రమాదాల నివారణకు యాప్

### ఇక ఆన్ లైన్ లో విద్యుత్ లైన్ క్లియరెన్స్

### అందుబాటులోకి తీసుకొచ్చిన ఎన్ పిడీసీఎల్

### యాప్పై అధికారులు, ఉద్యోగులకు శిక్షణ పూర్తి




నిడమానూరు, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): విద్యుత్ విని యోగదారులకు మరింతగా మెరుగైన, నాణ్య మైన సేవలు అందించేందుకు తెలంగాణ ఎన్ పిడీసీఎల్ ఆధునిక సాంకేతిక పద్ధతులు అవలంభి స్తోంది. ఇందులో భాగంగా విద్యుల్ లైన్ క్లియరెన్స్ (ఎల్సీ ) సులభంగా ఉండేలా చర్యలు చేప ట్టింది. ఫోన్ కాల్ ద్వారా ఎల్సీ తీసుకోవడం వల్లన కొన్ని సందర్భాల్లో విద్యుత్ ప్రమాదాలతో పాటు అనేక సమస్యలు ఉ త్పన్నమవుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించేందుకు ఎల్సీ (విద్యుత్ సరఫరా నిలిపివేత, పునరుద్ధరణ ) తీసుకోవడానికి ఎన్పీడీసీఎల్ ప్రత్యేక యాప్ రూపొందించింది. ఇప్పటి వరకు ఎల్సీ తీసుకుంటే తీసుకున్న ఉద్యోగికి, సబ్ స్టేషన్ ఆపరేటర్ కు మాత్రమే తెలిసేది. కానీ యాప్ ద్వారా ఏఈ, ఏడీఈ, డీఈలు కూడా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. దీంతో ఎల్సీపై అందరి పర్యవేక్షణ కొనసాగుతుంది.

**-అమలు ఇలా..**

ఎల్సీ తీసుకోవాలనుకునే లైన్ మెన్ యాప్ ఓపెన్ చేసి అందులో సంబంధిత ఏఈకి విన్నవించుకుంటే ఏఈ పరిశీలించి ఫీడర్ ఎల్సీ ఇవ్వడానికి వీలు ఉందా లేదా అని పరిశీలించి అనుమతి ఇస్తారు. ఏఈ అనుమతి మేరకు లైన్మెన్, సబ్ స్టేషన్ ఆపరేటర్లకు యాప్ ద్వారా సమాచారం అందుతుంది. దీని ఆధారంగా యాప్ లో నిర్దిష్టంగా పేర్కొన్న ఫీడర్ లు ఎల్సీ ఇస్తారు. దీంతో విద్యుత్ సరఫరా నిలిపివేత, పునరుద్ధరణ పను లు బాధ్యతగా జరుగుతాయి. ఎలాంటి పొర పాట్లు జరగకుండా యాప్ తగు సూచనలు ఇస్తుంది. హెల్మెట్ ధరించాలని, హ్యాండ్ గ్లాజు పెట్టుకోవాలని, ఎర్త్ రాడ్ వాడాలని, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా లేదా వంటి జాగ్రత్తలు యాప్ గుర్తు చేస్తుంది. ఎక్కడైనా డబుల్ ఫీడరింగ్ ఉందా..? ఈ ఫీడర్ కు వేరే ఫీడర్ తో అనుసంధానం ఉందా..? వంటి సమాచారాన్ని కూడా తెలియజేస్తుంది. డబుల్ ఫీడరింగ్ ఉంటే రెండు ఫీడర్లలో ఎల్సీ తీసుకోవడమా..? లేదా ఇతరత్రా జాగ్రత్త లు తీసుకోవచ్చా..? అని సంయమనం చేసుకుని సిబ్బంది పనులు పూర్తి చేస్తారు. ఎల్సీ తీసుకున్న ఫీడర్లో పని కాగానే సంబంధిత లైన్మెన్ యాప్లో ఆ సమాచారాన్ని పొందుపరచి విద్యు త్ సరఫరా పునరుద్ధరించవచ్చనే సంకేతాన్ని, సమాచారాన్ని యాప్ ద్వారా చేరవేస్తారు. దీన్ని సంబంధిత సెక్షన్ ఏఈ పరిశీలించి సబ్ స్టేషన్ ఆపరేటర్ కు చేరవేస్తారు. దీంతో ఎల్సీ తీసుకున్న ఫీడర్ లో విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తారు.

**-అనవసర ఎల్సీలకు చెక్ శరత్ కుమార్,ఏఈ,నిడమనూరు.**



విద్యుత్ వినియోగదారులకు మరింత ఉత్తమ సేవలు అందించడంతో పాటు భద్రతా ప్రమాణాలు పెంచడానికి ఎన్పీడీసీఎల్ ఎల్సీ యాప్ ను ప్రత్యేకంగా రూపొందించింది. నిడమానూరు మండలంలో 6సభ్ స్టేషన్ లకు గాను 26ఫీడర్లు ఉన్నాయని నిడమానూరు విద్యుత్ ఏఈ శరత్ కుమార్ తెలిపారు.యాప్ తో ఉ ద్యోగుల మధ్య సమన్వయం ఉంటుంది. ఏ లైన్ పై పనులు జరుగుతున్నాయో కూడా సులభంగా తెలుస్తోంది. మొత్తంగా అనవసర ఎల్సీలు తగ్గుతాయి. యాప్ ద్వారా విద్యుత్ అంతరాయాలు, మానవ తప్పిదాలు, విద్యుత్ ప్రమాదాల నివారించవచ్చు

# సమస్యలకు పెనుభూతమైన ధరణి స్థానంలో భూభారతి

### రైతులకు చుట్టంగా భూభారతి

### భూభారతితో రైతులకు అనేక ప్రయోజనాలు

### భూ భారతితో బిఆర్ఎస్ నాయకుల అక్రమాలు బయటకు తీస్తాం

### రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, ఏప్రిల్ 26,(ప్రజా జ్యోతి): ఎన్నో సమస్యలకు కారణమైన ధరణి స్థానంలో భూ భారతిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్





సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ వెల్లడించారు. శనివారం మద్దిరాల మండల కేంద్రంలోని మధు గార్డెన్ లో మద్దిరాల తహసిల్దార్ అమీన్ సింగ్ అధ్యక్షతన భూభారతి చట్టంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు తో కలిసి రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతులకు చుట్టంగా పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి అనే చట్టంతో పేదల భూములను కొల్లగొట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమాలను భూ భారతి చట్టం ద్వారా బయటికి తీస్తామని హెచ్చరించారు. రైతులు పారదర్శకంగా, వేగంగా తమ భూ వివరాలు తెలుసుకోవడంతో పాటు రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, వారసత్వ నమోదు లాంటి సౌకర్యాలు పొందేందుకు ఉ పయోగపడుతుందని వివరించారు. మొత్తంగా దీర్ఘకాల భూ సమస్యలకు భూ భారతి శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు. ధరణి లో భూ సమస్యల కోసం అప్పీల్ వ్యవస్థ లేదని, కోర్టులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఉండేదని.. భూ భారతిలో రెండంచెల అప్పీల్ వ్యవస్థను తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఇటువంటి భూభారతి చట్టంతో రైతులకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలకు అడిషనల్ కలెక్టర్ సమాధానం చెబుతూ సవివరంగా వివరించారు. అనంతరం రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గజమాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,మద్దిరాల మండల స్పెషల్ ఆఫీసర్ అగ్రికల్చర్ నాగయ్య,ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారిని అనిషా రూహి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవిలమల్లు యాదవ్,రెవిన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో భూ సమస్యలన్నింటికి పరిష్కారం

### -నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

నిడమానూరు,ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి): భూ భారతితోనే భూముల సమస్యలన్నింటికి పరిష్కారం అవుతాయని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ధరణిలో చేసిన తప్పులను ఇప్పుడు సరి చేసుకోవచ్చని చెప్పారు. రికార్డుల సవరణతో పాటు,రికార్డుల నిర్వహణ, భద్రపరచడం ప్రతి సంవత్సరం రికార్డులను ప్రదర్శించే వెసులుబాటు భూ భారతిలో ఉ







భారతి చట్టం పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి.భవిష్యత్తులో అన్ని రాష్ట్రాలు ఈ చట్టాన్ని అవలంబించేందుకు ఆస్కారం ఉందని అన్నారు.అదేవిధంగా ధరణి వల్లన రైతులు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ప్రత్యేకంగా భూ వివాదాలు, గట్ల పంచాయతీ వంటివి ఎన్నో పరిష్కారం కానీ సమస్యలను ఎదుర్కొన్నారన్నారు. ధరణి చట్టంలోని రైతుల ఇబ్బందులను తీర్చేందుకు కొత్త చట్టం తీసుకురావాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచించి ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నరలోపే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు .భూ సమస్యలన్నింటిని భూ భారతిలో తీర్చడం జరుగుతుందని చెప్పారు. భూ భారతి చట్టంపై ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. అయితే భూ సమస్యలన్ని తహశీల్దార్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కారమైనప్పటికీ కొన్ని కేసులు కోర్టు స్థాయిలో మాత్రమే పరిష్కారం అవుతాయన్నారు .అలాంటి వాటి పట్ల రైతులు వేచి ఉండాల్సిన అవసరం ఉందన్నారు .త్వరలోనే అధికారులు ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబోతున్నారని ఆయన వెల్లడించారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఒదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో అన్ని వర్గాలతో ఆలోచించి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, రైతులు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇంచార్జీ రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డిలు భూ భారతి చట్టం ప్రాధాన్యతను తెలియజేశారు. అంతేకాక ధరణి పోర్టల్ లో ఉన్న సమస్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,గుర్రంపోడ్ తహశీల్దార్ ఫరీదుద్దిన్, ఎంపిడిఓ మంజుల,తదితరులు హాజరైయ్యారు .

## భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు అమలు చేయాలి

### భూ భారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలి

### భూ భారతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ప్రతినిధి): భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేసి రైతులకు న్యాయం జరిగేలా రెవెన్యూ యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.





నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూ భారతిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టాన్ని ఎలాంటి అవినీతికి పాల్పడకుండా తు.చ తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అందువల్ల రెవెన్యూ అధికారులు నిజాయితీగా పనిచేయాలన్నారు. భూములు సర్వే చేసిన తర్వాత మ్యుటేషన్ చేసినట్లయితే ఎలాంటి వివాదాలకు అవకాశం ఉండదన్నారు. ఒక ఎకరా ప్రభుత్వ భూమి కూడా మాయం కాకుండా కాపాడుతామన్నారు. మొఖా మీద ఉన్న రైతులకు హక్కు కల్పించడమే భూ భారతి ఉద్దేశమని, అందువలన రైతులు వారి భూములకు సంబంధించిన పూర్తి వివరాలను కలిగి ఉండడమే కాక మోకపై ఉండాలని కోరారు. ధరణి పోర్టల్ లో అనుభవదారు కాలం లేదని, భూ భారతిలో 4 వ సెక్షన్ లో అనుభవదారు కాలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మోకాపై ఒకరు, రికార్డులలో ఒకరు ఉంటే నిజమైన రైతులు దరఖాస్తు చేసినట్లయితే వాటిని పరిశీలించి విచారణ చేసి సారి చేస్తామన్నారు. గతంలో ధరణి లో ఏదైనా తప్పులు జరిగితే సవరించేందుకు అవకాశం లేకుండేదని, భూ భారతిలో ఆర్డీవో లేదా జిల్లా కలెక్టర్ స్థాయిలో సవరించే అధికారం ఉందన్నారు. భూసేకరణ ద్వారా సేకరించిన భూములలో ఎంజాయ్ మెంట్ సర్వేను తప్పనిసరిగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానాలు చెప్పారు. నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డిభూ భారతి చట్టం ప్రాముఖ్యతను తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ సమావేశానికి అధ్యక్షత వహించగా, మండల స్థాయి అధికారులు, రైతులు హాజరయ్యారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గరిడేపల్లి,ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని నవచైతన్య ఉన్నత పాఠశాలలో 2005 – 06 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.అప్పటి ఉపాధ్యా యులు కోనుగంటి వీరారెడ్డి, దేవులపల్లి వెంకట చారి లను ఘనంగా సన్మానించారు.అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉ పాధ్యాయులు పంచుకున్నారు.చాలా సంవత్సరాల తర్వాత అప్పట్లో చదువుకున్న మిత్రులను కలవడం



చాలా సంతోషకరమని ఈ పాఠశాలల్లో చదివి కొందరు ప్రభుత్వ ఉ ద్యోగాల్లో,ప్రైవేటు రంగాల్లో,రాజకీయ రంగాల్లో రాణిస్తున్నామని క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని అన్నారు.విద్యార్థిని,విద్యార్థులు ఒకచోట చేరిన ఆనాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకొని ఆనందంతో ఉత్సాహంగా గడిపారు. సహపంక్తి భోజనాలు చేసి గ్రూప్ ఫోటోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెవుల వీరబాబు, బోలిశెట్టి వీరబాబు,పోలిశెట్టి వినయ్,మహమ్మద్ రహీంపాషా,శాసనలా రవీందర్,పష్య ప్రవీణ్ రెడ్డి, కీసరి నరేష్,కుసుమ రాజశేఖర్ రెడ్డి,రావుల విజయ్,రావుల సతీష్, వీరశేఖర్,గోళ్ల నాగరాజు, సిద్దల పుల్లయ్య,రెడబోతు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ భీమ్ గల్ మండల అధ్యక్షుడు దోనకంటి నర్సయ్య



**భీమ్ గల్ ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రేపు వరంగల్లో నిర్వహిస్తున్న రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని గౌరవ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే ప్రశాంత్రె రెడ్డి ఆదేశానుసారం. భీంగల్ మండల కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు. భీంగల్ మండలం మరియు పట్టణం నుండి 14 బస్సుల్లో 700 మంది పార్టీ నాయకులు కార్యకర్తలను తరలించాలని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. రేపు ఉదయం 9:00 గంటలలోపు ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి కార్యకర్త బస్సుల్లోనే బహిరంగ సభకు తరలిరావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొనకంటి నర్సయ్య, మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జెడ్పిటిసి చౌటుపల్లి రవి, మాజీ జడ్పి కోఆప్షన్ ఎంఏ మోయిజ్, సొసైటీ చైర్మన్ శివసారి నర్సయ్య ,శర్మ నాయక్, తూకాజీ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భగత్, కౌన్సిలర్లు బొదిరె నరసయ్య, మూత లింబాద్రి ,మల్లెల ప్రసాద్, సతీష్ గౌడ్, లింగం నాయక్, ఎంఏ రజాక్, పర్సన్ నవీన్, తుమ్మ ముత్తెన్న మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసూళ్లకు పాటుపడుతున్న మున్సిపల్ సిబ్బంది



**కామారెడ్డి ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి టౌన్:** కామారెడ్డి మున్సిపాలిటీ లో అనుకూలంగా ఉండే సిబ్బందిని నియమించుకుని వసూళ్లకు పాటుపడుతున్న అధికారులు కామారెడ్డి మున్సిపాలిటీ పాలకవర్గం యొక్క గడువు పూర్తవడంతో అడిగే నాయకులు లేక అధికారుల ఆగడాలకు అద్దు అదుపు లేకుండా పోయింది కాలనీ లలో పనిచేస్తున్న సిబ్బందిని ఇతర పనులకు బదలాయించి తమకు అనుకూలంగా ఉండే సిబ్బందిని తమ అడుగులకు మడుగులు ఒత్తే సిబ్బందిని నియమించుకొని ప్రజలనుండి వసూళ్లు చేసిన డబ్బులను వాటాలు పంచే కునే సిబ్బందిని నియమించుకున్నారు కామారెడ్డి పట్టణంలోని 16 వ వార్డ్ లో గతం లో పనిచేసిన లింగం అనే సిబ్బంది పైన గత కౌన్సిలర్ కి ఫిర్యాదులు వెళ్లడంతో అతనిని వేరే పనికి బదిలీ చేసి మరొక వ్యక్తిని నియమించారు కానీ మున్సిపల్ పాలక వర్గం గడువు ముగియడంతో ప్రజల నీటి కష్టాలు ఆసరాగా చేసుకుని గతంలో పనిచేసిన వ్యక్తిని మున్సిపల్ ఏ ఈ మళ్ళీ తిరిగి నియామించుకున్నాడు ప్రజలు ఎన్నిసార్లు ఏ ఈ తో చెప్పినా వినకుండా పెడచెవినపెడుతున్నాడు

## డబుల్ బెడ్ రూం ఇళ్ళ బిల్లులు పంపిణీ చేసిన పోచారం



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 26** లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ బిల్లులు అందిస్తామని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని తన నివాసంలో బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు రూ. 37.70 లక్షల డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేశారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు , మాజీ ఎంపీపీ రఘు, మాజీ ఎంపిటిసి సందీప్ పటేల్, శశికాంత్, బాబా, కిరణ్ బోయిని శంకర్, లాయక్ , ఆరీఫ్, దుంపల రాజు, మన్నాన్, లాడెగాం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్ధికి సైకిల్ అందచేత




**బీర్కూర్ ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 26** బీర్కూర్ గ్రామమనికి చెందిన అంకోల్ కృష్ణ శనివారం రోజు బీర్కూర్ గ్రామానికి చెందిన గోపన్ పల్లి మహేష్ 9వ తరగతి చదివే నిరుపేద విద్యార్ధికి సైకిల్ అందచేశారు. సైకిల్ తో పాటు వేయి రూపాయల నగదు, పెన్నులు అందచేసి చదువు కొరకు ఏ అవసరం ఏ సహాయం అవసరం వచ్చిన సహాయం చేస్తానని హామీఇచ్చారు. మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ సహాయం అందించిన అంకుల్ కృష్ణకు రామాలయం కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు మేకల విట్టల్, పెంద్యాల శ్రీకాంత్, రాచప్ప పటేల్, రాణం పల్లి పీరయ్య, మెక్క శివరాజ్, బీరప్ప తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ ఏప్రిల్ 26** ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షుడు గంగాధర్ చారి డిమాండ్ చేశారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు ప్రత్యేక శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసి 150 రోజులు పని కల్పించాలని, వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డు జారీ చేయాలని కోరారు. బాన్సువాడ కేంద్రంగా వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీ కోసం సదరం క్యాంపు నిర్వహించాలన్నారు. బాన్సువాడ, పిట్లం, బిచ్కుంద, నిజాంసాగర్ ఆర్టీసీ షాపింగ్ కంప్లెక్స్ లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్వయ్య, సంగప్ప, గంగారాం, సంగ్రామ్, రవీందర్, సంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కుల పంపిణీ



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26.** బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన 48 మంది లబ్ధిదారులకు రూ 37,70,935/- ముప్పై ఏడు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల ముప్పై అయిదు రూపాయలు డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్న బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు.



## కరెంట్ షాక్‌తో పాడి గేదె మృతి



**రుద్రూర్, (ప్రజాజ్యోతి):** కరెంట్ షాక్‌తో సుమారు రూ. లక్ష 25 వేల విలువ చేసే పాడిగేదె మృతి చెందిన ఘటన రాణంపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలు.. రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామానికి చెందిన రైతు బోయి శ్రీనివాస్ గేదెలపై తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. మేత కోసం గేదెలను తీసుకువెళ్లే క్రమంలో గ్రామ శివారులో ఒక పొలంలో మేత మేస్తున్న గేదె ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. షాక్ కు గురైన గేదె గర్భం దాల్చి ఉందని రైతు బోరున విలపించాడు. నిరుపేద రైతు అయిన బోయి శ్రీనివాస్ ను ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నిరుపేద విద్యార్ధికి అకోల్ కృష్ణ సైకిల్ అందచేత



**కామారెడ్డి జిల్లా బీర్కూర్ ప్రజా జోతి (ఏప్రిల్ 26** బీర్కూర్ గ్రామమనికి చెందిన అంకోల్ కృష్ణ శనివారం రోజు ఇదే గ్రామానికి చెందిన గోపన్ పల్లి మహేష్ 9వ తరగతి చదివే నిరుపేద విద్యార్ధికి సైకిల్ అందచేశారు. సైకిల్ తో పాటు వేయి రూపాయల నగదు, పెన్నులు అందచేసి చదువుకు అవసరం ఏ సహాయం అయినా చేస్తానని హామీఇచ్చారు. మంచిగా చదువుకొని వృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు మేకల విట్టల్, పెంద్యాల శ్రీకాంత్, రాచప్ప పటేల్, రాణం పల్లి పీరయ్య, మెక్క శివరాజ్, బీరప్ప తదితరులు ఉన్నారు.

## 25వ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం



**కామారెడ్డి: ప్రజా జ్యోతి టౌన్ ఏప్రిల్ 26 :**కామారెడ్డి జిల్లా వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కేంద్రం లోని గంప గోవర్ధన్ ఆఫీస్ లో ఈరోజు సాయంత్రం మాజీ మంత్రి బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ జుక్కల్ ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే జాజల సురేందర్ బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్ పత్రిక ప్రతినిధులతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఇట్టి భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు

## చేపల వేటకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి



**కామారెడ్డి రూరల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26** దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్లూర్ ఎల్లారెడ్డి వాగులో పడి అదే గ్రామానికి చెందిన తోట భాస్కర్ అనే వ్యక్త చనిపోయినట్లు ఎస్ఐ. రాజు తెలిపారు. అయన కుమారుడు బన్నీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కూచిపూడి కళాకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు



**కామారెడ్డి:ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి టౌన్:** కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రతాప్ గౌడ్ నేతృత్వం లోని కూచిపూడి కళాక్షేత్రం కి చెందిన ఏడుగురు విద్యార్థులు భారత్ ఆర్ట్స్ అకాడమీ వాళ్ళు నిర్వహించిన కూచిపూడి డాన్స్ పాఠ్యాంశం పై హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియం నందు నిర్వహించిన నృత్యరూపకం లో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో చోటు సంపాదించుకోవడం జరిగింది విద్యార్థుల ప్రతిభని మెచ్చుకొని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అభినందించడం జరిగింది

## భూభారతి చట్టంపై ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26.** 14 ఏప్రిల్ 2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా శనివారం బీబీపేట్, దోమకొండ మండల కేంద్రంలోని రైతువేదిక లలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసిలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్,స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణీలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పంటలు సాగు చేసే పొలాల్లో ఫాం పాండ్స్ నిర్మించుకోవాలని, భూ గర్భ జలాలు అంతరించి పోతున్న తరుణంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేవిధంగా ఫాం పాండ్స్, ఇంకుడు గుంతలు, కాంటూరు కందకాలు ఏర్పాటుచేసుకోవాలని రైతులకు సూచించారు. వీటి నిర్మాణాలవలన భూగర్భ నీటి సాంద్రత పెరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామ పంచాయతీలో కనీసం 5 ఫామ్ పాండ్స్ నిర్మించాలని, ఉపాధి హామీ పథకం క్రింద ఈ పనులు చేపట్టవచ్చని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది రైతులకు వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. ర్డీఓ వీణ మాట్లాడుతూ, భూ భారతి చట్టం గురించి వివరించారు. గత ధరణీ లో 33 మాడ్యూల్స్ ఉండేదని, ఈ భూ భారతి చట్టంలో కేవలం 6 మాడ్యూల్స్ తో భూముల యాజమానుల సమస్యలు తీర్చడానికి వీలు కలుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని, దానికి ముందు కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసి ఆర్డీఓ పూర్తి విచారణ జరిపి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారనీ తెలిపారు. గతంలో ధరణీ లో అప్పీలు ప్రొవిజన్ లేదని, కేవలం సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని తెలిపారు. భూభారతి చట్టంలో తహసీల్దార్ నిర్ణయించిన వాటిపై అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉందని, ఆర్డీఓ ఇచ్చిన ఆదేశాలకు అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, ఒక వేళ కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు వెళ్లవచ్చని తెలిపారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. బీబీపేట్, దోమకొండ లోని పలువురు రైతులు మాట్లాడుతూ, ధరణీ వలన రైతులు సమస్యలను ఎదుర్కొన్నారని, సమస్యలు ఉత్పన్నమైనవని తెలిపారు. రైతుల సంక్షేమం దృశ్య ప్రభుత్వం భూ భారతి చట్టం సరళీకృతం చేసిందని తెలిపారు. ఈ సదస్సులోఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అంబలి చలివేంద్రం కేంద్రమును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 26.** శనివారం టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మరియు ఇంచార్జ్ అదనపు కలెక్టర్ చందర్ నాయక్ ముఖ్య అతిథులుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు ఏర్పాటు చేసిన అంబలి మరియు చలివేంద్రం కేంద్రమును కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి కలెక్టరేట్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ఇట్టి సందర్భంగా పలు సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం మరియు అంబలి కేంద్రం యొక్క దాహం తీర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అదేవిధంగా టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అదేవిధంగా ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్న టిఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ను టీఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం టీఎన్జీవోస్ జిల్లా శాఖ యొక్క ఆనవాయితీగా వస్తుందని..ఇట్టి చలివేంద్రం మరియు అంబలి కేంద్రం ఏర్పాటు చేయడానికి ప్రోత్సహిస్తున్న జిల్లా కలెక్టర్ కి మరియు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..కార్యదర్శి ఎం నాగరాజు. సహాధ్యక్షులు ఎం చక్రధర్. కోశాధికారి ఎం దేవరాజు. ఉపాధ్యక్షులు యు సాయిలు, జె. శ్రావణ్ కుమార్, బి లక్ష్మణ్, రాజమణి, బి రాజేశ్వర్ మరియు ఎంసీ పోచయ్య. జాయింట్ సెక్రెటరీలు రమణ, ఖదీర్, రాజమణి మరియు రాజారెడ్డి. ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్..కల్చరల్ సెక్రెటరీ రాజ్ కుమార్. ఈసీ మెంబర్ శ్రీకాంత్, సాయినాథ్ మరియు అశ్వాక్..కామారెడ్డి అర్బన్ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి మరియు సృజన్ రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు. ఉపాధ్యక్షులు ఎం కిషన్. టిఏఎంఎస్ఏ రాష్ట్ర కోశాధికారి కె శివకుమార్. మరియు సమీకృత జిల్లా కార్యాలయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వేలాదిగా తరలి వెళ్దాం

–బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేద్దాం
–జోగిపేట మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి నాగభూషణం

అందోల్ (ప్రజాజ్యోతి):
అందోల్ నుండి వేలాదిగా తరలి వెళ్లి వరంగల్ లో జరుగనున్న బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేద్దామని జోగిపేట ఏఎంసి మాజీ చైర్మన్ పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఆదివారం వరంగల్ లో నిర్వహిస్తున్న రజోత్సవ సభ సందర్భంగా శనివారం పేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ డిబి నాగభూషణం మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ అధినేత కేసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రజితోత్సవ సభను విజయవంతం చేయడానికి మన ఆందోల్ నుండి వేలాదిగా వెళదాం అని పిలుపునిచ్చారు. సభకు బయలుదేరే ముందు ప్రతి



గ్రామంలో జెండా ఎగురవేసి భారీ ఎత్తున సభకు తరలిరావాలని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత, పది సంవత్సరాలు తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించిన దార్శనికుడు అయిన కేసిఆర్ నాయకత్వాన్ని సమర్థిస్తూ, టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జన నాయకుడి సైనికులుగా మనమంతా సమావేశానికి కదిలి వెళ్లాలని పిలుపునిచ్చారు.

## పోచయ్య మరణం బాధాకరం

–మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట ఏప్రిల్26 (ప్రజా జ్యోతి ) :
అందరి తలలో నాలుకగా ఉండే వెంకట్రావుపేట కు చెందిన పొట్టనోల్ల పోచయ్య ఆకస్మిక మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. ఆయన మృత దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు.. వారి కుటుంబీకులకు మనోధైర్యం అందించి తనవంతుగా రూ. 2500 ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోచయ్య కుమారుడు రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదం లో





మరణించగా, నేడు తండ్రి పోచయ్య మరణించడం తో వారి కుటుంబానికి తీరని లోటన్నారు.. పరామర్శించిన వారిలో నాయకులు డబ్బికారి పెంటోజీ, బండారు స్వామి గౌడ్, కొమురయ్య, లింగం, ఎల్లయ్య, మల్లయ్య, కనకయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

## వేసవి శిబిరాలు విద్యార్థులకు దోహదం

జగదేవపూర్: ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి)
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీసేందుకు వేసవి శిబిరాలు ఎంతో దోహదం చేస్తాయని ఎంఈఓ మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఇటిక్యాల, తిగుల్, మునిగడప, జగదేవపూర్, కొండాపూర్ గ్రామాల్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిబిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని ఐదు పాఠశాలలో వేసవి శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎండ నుండి రక్షణ కలుగుతుందని తెలిపారు. వేసవి శిబిరాల వల్ల విద్యార్థుల్లో దాగిన ప్రతిభ వెలికి తీసేందుకు ఎంతో దోహదపడతాయన్నారు. శిబిరాల్లో విద్యార్థులకు



యోగా, చిత్రలేఖనం, కళనైపుణ్యం తదితర వాటిపై విద్య బోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి శిబిరాలు మే 10 వ తేదీ వరకు కొనసాగుతాయని వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శంకర్, గోపికళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి సభను తరలిరండి

– బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి

జగదేవపూర్: ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి)



టిఆర్ఎస్ స్థాపించి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు టిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ తిగుల్ గ్రామ కమిటీ అధ్యక్షులు నాగేలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యంగా ఏర్పడిన టిఆర్ఎస్ పురుడు పోసుకొని 25 ఏళ్ళు పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన రజతోత్సవ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. 27న ఎల్కతుర్తి లో జరిగే సభకు బీఆర్ఎస్ శ్రేణులు, ఉద్యమ నాయకులు, అభిమానులు, మేధావులు, కళాకారులు, రచయితలు, గాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి మరోసారి తెలంగాణ సత్తా చాటాలని కోరారు. ఊరూరా ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ చేసి వాహనాల్లో బయలుదేరాలని పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ వజ్రోత్సవ సభను విజయవంతం చేయండి

ుఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలిరావాలి
ుశివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు వై.రమణ గౌడ్

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:
దేశ చరిత్ర పుటల్లో నిలిచే విధంగా వరంగల్ ఎల్కతుర్తిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వంలో బిఆర్ఎస్ వజ్రోత్సవ



మహాసభ జరగనుందని మెదక్ జిల్లా శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు వై.రమణా గౌడ్ శనివారం నాడు మాజీ జెడ్పిటి సభ్యులు మహేష్ గుప్తా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు.శివ్వంపేట మండలంలోని 40 గ్రామాల నుండి ఎలుకతుర్తి సభకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వేలాదిగా నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ అభిమానులు తరలిరావాలని పార్టీ కూడా అన్నీ ఏర్పాట్లు కల్పిస్తుందని రమణ గౌడ్ తెలిపారు.ఎల్కతుర్తి లో జరిగే మహాసభకు15 లక్షల మంది హాజరు కానున్నారని ఆయన గుర్తు చేశారు.ప్రత్యేక తెలంగాణ సాధించిన కేసీఆర్ సభకు తెలంగాణ ప్రాంత ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొననున్నారని రమణ గౌడ్ అన్నారు,బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావమై 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వజ్రోత్సవ సభ జరుగుతుందని ఆయన అన్నారు.నేడు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగరవేసి శివ్వంపేటకు చేరుకొని బయలుదేరాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, బాధలను ప్రజలందరికీ చాటి చెబుతామన్నారు.కేసీఆర్ సభ కోసం యావత్తు తెలంగాణ ప్రజలందరూ ఎదురుచూస్తున్నారనీ తెలిపారు.ఈ వజ్రోత్సవ శంఖారావం వల్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ఎం.లక్ష్మీనరసయ్య,మాజీ సర్పంచులు బాలమని నరేందర్,అనూష అశోక్ గౌడ్,అనిత రాజశేఖర్ గౌడ్,చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా,నువ్వుల దశరథ,వంజరి కొండల్,ముత్యంరెడ్డి,ఏనుగు కృష్ణారెడ్డి,నజిరుద్దీన్,కొత్తపేట వెంకటేష్ గౌడ్,త్రినేష్ గౌడ్,భీమనపల్లి మురళి,సారా శేఖర్ గౌడ్,జోగి నవీన్,ముదగల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు అందక గోపాలమిత్ర ఉద్యోగులకు కష్టంగా మారిన కుటుంబాల పోషణ

మెదక్ జిల్లా గోపాలమిత్ర అధ్యక్షులు పల్లెపాటి అశోక్

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:
పశు వైద్యాధికారులు,రైతులకు,మధ్య అనుసంధాన కర్తలుగా ఉంటూ,పాడి సంపద వృద్ధికి పాటుపడుతున్న గోపాల మిత్రులకు



వేతనాలు అందక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఒక రకంగా చెప్పాలంటే వారి కుటుంబాల పోషణ భారంగా మారిందని చెప్పవచ్చు. గత ఎనిమిది నెలలుగా ఇదే పరిస్థితి నెలకొందని గోపాలమిత్ర జిల్లా అధ్యక్షులు పల్లెపాటి అశోక్ విలేకరులతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు,జీవాలకు గాలికుంటు,నివారణ టీకాలు,నట్టల నివారణ,మందులు వేయడంతో పాటు,కృత్రిమ గర్భాధారణ,కార్యక్రమం అమలులో గోపాలమిత్రులు,కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పవచ్చు.వీరికి ప్రభుత్వం సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది.ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 162 మంది విధులు నిర్వహిస్తున్నారు.వీరంతా వేతనాల కోసం ఎదురుచూస్తున్నారని మెదక్ జిల్లా అధ్యక్షులు పల్లెపాటి అశోక్ అన్నారు,ప్రతినెల టిఎస్ఎల్డిఏ సీఈవో కార్యాలయం నుండి విడుదల చేస్తుంటారు.మరోవైపు పశువుల్లో కృత్రిమ గర్భధారణ నిర్ధారణ చేసినందుకు 100 రూపాయలు చొప్పున ప్రోత్సాహం చెల్లించాల్సి ఉండగా,ఇప్పుడు అది కూడా లేకపోవడం విచారకరమని అన్నారు,వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని జిల్లా అధ్యక్షులు పల్లెపాటి అశోక్ అందరి తరపున ఆవేదన వ్యక్తం చేశారు,ఇప్పటికే తక్కువ వేతనంతో పనిచేస్తున్న తమకు 8 నెలలుగా వేతనాలు రాకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు,మా కష్టానికి తగ్గట్టుగా ప్రతిఫలం ఇవ్వాలని ఆయన కోరుతున్నారు.



## ప్రభుత్వాలు మారినా ఉద్యోగుల వైఖరి మారలేదు

యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్

చిన్నకోడూర్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)
మండలకేంద్రంలోనిపంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ భవనం




బిఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట డివిజన్ సర్పంచుల కండక్టర్ల దృష్టిలో పెట్టుకొని ఒక సబ్ డివిజన్ ఏర్పాటు చేయాలని జియో పాస్ చేసిన చిన్నకోడూర్ మండల కేంద్రంలోని సబ్ డివిజన్ పెట్టారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ మాట్లాడుతూ నారాయణరావుపేట్ మండల్ బెజ్జంకి చిన్నకోడూర్ మండలాలకు సంబంధించి ఇక్కడ చిన్నకోడూర్ లో ఉప కార్య నిర్వహణ సిబ్బందిని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ సిద్దిపేటలో పనిచేస్తున్నారు.ఆఫీస్ కి ఎప్పుడొస్తుర్రో ఎప్పుడు పోతురో ఎవరికి తెలియని సమయం ఏర్పడుతుందన్నారు. పేరుకే చిన్నకోడూర్ సబ్ డివిజన్ ఆఫీసర్ సిబ్బంది ఎక్కడ అని ప్రశ్నించారు. డి .ఈ .ఈ. పి.ఆర్.ఏఈ.జేటిఓ. ఏ ఒక్కరు కూడా పనిచేయడం లేదు ఎప్పుడు చూసినా ఆఫీసుకు తాళం ఉండడం జరుగుతుందని ప్రజలు వాపోతున్నారు ప్రభుత్వాలు ఆఫీస్ అధికారులు మారడం లేదన్నారు. వెంటనే ఆఫీసు వినియోగం లోకి తీసుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.



## ఉద్యమ స్ఫూర్తితో ఎల్కతుర్తికి కదంతొక్కాలి

–మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట ఏప్రిల్26 (ప్రజా జ్యోతి ):
27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతో త్సవ భారీ బహిరంగ సభకు ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. తొగుట లో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పిడికెడు మందితో కెసిఆర్ గారి నాయకత్వాన పురుడు పోసుకున్న టి ఆర్ ఎస్



పార్టీ నీఖార్సయిన, నిస్వార్థ కార్యకర్తల మూలంగా ఎంతో ఎత్తుకు ఎదిగిందని, నేడు 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం గర్వంగా ఉందన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి నాయకత్వం లో బహిరంగ సభకు వెళ్ళడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 27న ఉదయం 11 గంటలకు అన్ని గ్రామాల్లో బి ఆర్ ఎస్ జెండాను ఆవిష్కరించి బహిరంగ సభకు బయలుదేరడం జరుగుతుందన్నారు.. ప్రతి గ్రామం నుంచి బయలుదేరే బస్సు సభా ప్రాంగణానికి రెండు గంటల ముందే చేరుకునేలా ఏర్పాట్లు చేసుకో వాలని, కేసీఆర్ ప్రసంగం విన్న తర్వాత అక్కడి నుంచి తిరిగి వచ్చేలా గ్రామాల్లోని ముఖ్య కార్యకర్తలు చూసుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం అన్నింటా విఫల మైందని ఆయన విమర్శించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో చేసిన అభివృద్ధి, ఉద్యమ స్ఫూర్తి కనబడేలా ఉద్యమకారులు, కార్యక ర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. యూత్ మండల అధ్యక్షులు మాదాసు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎల్కతుర్తి బహిరంగ సభకు యువత పెద్ద ఎత్తున తరలి వొచ్చి విజయవంతం చేయాలని కోరారు..ఆయన వెంట సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, సీనియర్ నాయకులు సుతారి రమేష్, అబిద్ హుస్సేన్, ఎంగలి నరేందర్ తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా**

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26 :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఎన్నికల హామీలలో భాగంగా ప్రకటించిన ఇందిరమ్మ గృహాలను దశలవారీగా మంజూరి చేస్తుందని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు,శనివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రకటించిన పథకాలలో భాగంగానే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శివ్వంపేట మండలానికి 382 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.అదేవిధంగా



పైలట్ ప్రాజెక్టు గ్రామమైన శభాష్ పల్లి గ్రామానికి 40 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన వివరించారు.మొత్తం శివ్వంపేట మండలానికి 422 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని ఈ విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు.లబ్ధిదారుల ఎంపిక గ్రామాలలో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని ఆయన వివరించారు.అసలైన అర్హులను గుర్తించి పార్టీలకతీతంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ప్రకటించి ఒక్క గృహం కూడా మంజూరు చేయని ప్రభుత్వం అప్పటి కేసీఆర్ ప్రభుత్వం,అప్పుడు కేసీఆర్ బి ఆర్ఎస్ నాయకులు కడుపు నింపుకోవడానికి వారి ఆస్తులు పెంచుకోవడానికి,పనిచేసేదే తప్ప ప్రజల కోసం ఏ ఒక్కరోజు కూడా పనిచేసిన దాఖలాలు లేవని ఆయన ఆరోపించారు.కానీ ప్రస్తుత మన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని నవీన్ గుప్తా గుర్తు చేశారు,మొత్తం శివ్వంపేట మండలానికి 422 ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,కి ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ,వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,శివ్వంపేట మండలం కాంగ్రెస్ పార్టీ తరపున,మండల ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్పష్టం చేశారు.

## సొంత డబ్బులతో సీసీ రోడ్డు వేయించిన మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:
మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి శివ్వంపేట గ్రామంలో నికి రావడానికి లింకు రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది.దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు,మాజీ జడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా వెంటనే స్పందించి గ్రామస్తులకు సౌకర్యంగా ఉండాల నే,ఉద్దేశంతో తన సొంత డబ్బులతో శనివారం నాడు జెసిపి,డోజర్,టిప్పర్ల ద్వారా మెటీరియల్ తెప్పించి సిసి రోడ్డు వేయించడం జరిగింది.అదేవిధంగా



శివ్వంపేట పెద్ద చెరువు కట్ట పైనుండి వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వెళుతుంటారని చెరువు కట్ట కూడా అధ్వానంగా తయారైందని,ఆ చెరువు కట్టను కూడా తాను దగ్గరుండి బాగు చేయించానని మహేష్ గుప్త గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ రాజీపేట పద్మా వెంకటేష్,గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీనరసయ్య,నాయకులు బాసంపల్లి రామా గౌడ్,బాసంపల్లి పోచ గౌడ్,పత్రాల త్రినేష్ గౌడ్,సుదర్శన్ గౌడ్,మీనాజీపేట కుమార్,వేణు,చారి,వజ్జ హరి,సాయి,నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుకు పాడి గేదెలు మృతి, తాటి చెట్టు దగ్ధం

తొగుట ఏప్రిల్26( ప్రజాజ్యోతి):





పిడుగుపాటుకు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన మండలంలోని వరదరాజు పల్లి గ్రామం లో చోటుచేసుకుంది. శుక్రవారం బాధితులు, గ్రామ స్తులు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామానికి చెందిన రేపాక పరుశరాములు వ్యవసాయం చేసు కుంటూ జీవిస్తున్నాడు. తనకు ఉన్న 2 ఏకరాలా వ్యవసాయ బూమిలో 10 గుంటలు పశువుల మేతను పండించి పడిగేదలను పెంచుతున్నాడు. వాటి పాలు అమ్ముకుంటూ, వ్యవసాయం చేసు కుంటూ జీవిస్తున్నాడు. సాయంత్రం వచ్చిన గాలి, వాన, ఉరుములు, పెరుపులు రావడంతో తన వ్యవసాయ బుమిలో పిడుగు పడి గౌడి గేదెలు మృత్యు వాత పడ్డాయి. వాటి విలువ రూ. 2.25 లక్షలు విలువ ఉంటుందని బాధితుడు అవేదన వ్యక్తం చేశారు. గుడికందుల గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ కాలని ఇండ్ల వెనుకాల దాదాపు 100 మీటర్ల దూరంలో తాటి చెట్టు పై పిడుగు పడి చెట్టు పూర్తిగా కాలి పోయింది. ఇండ్లకు దూరంగా పిడుగు పడడంతో బారి ప్రమాదం తప్పదని గ్రామస్తులు తెలిపారు.

# భూ వివాదాల పరిష్కారానికి భూభారతి..!



- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి
- నందిగామ కొత్తూరులో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు..!
- హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్



**నందిగామ, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** రైతుల సంక్షేమ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. భూ వివాదాల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గ నందిగామ కొత్తూరు మండలాలలో శనివారం భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన చట్టం భూభారతి గురించి క్లుప్తంగా వివరించారు. ప్రజలకు ఎలాంటి భూవివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను ఏర్పరుస్తు ఆర్ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు. ధరణి స్థానంలో కొత్తగా భూభారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ ఎన్ ఆర్ సరిత, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, ఎంపిటిసిలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, రామ్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ ప్రోత్సాహం



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** రెజ్లింగ్, బాక్సింగ్ లలో రాణిస్తున్న అక్క తమ్ముళ్ల కు హోప్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ ఒలంపిక్ సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్ రెజ్లింగ్, బాక్సింగ్ కిట్ల కొనుగోలు కోసం నగదు ను అందచేశారు. శనివారం చందా నగర్ హుడాకాలనీలో ని హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో యంఐజికి చెందిన సుంకు కావ్య రెజ్లింగ్ లో సుంకు హర్షవర్దన్ బాక్సింగ్ లో జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించి పలు పథకాలు సాదించారు. రానున్న రోజుల్లో జరిగే టోర్నమెంట్ లో మరింత రాణించాలని అలోచనతో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ అధునిక కీట్ల కోనుగోలు కు నగదును అందచేశారు. విద్యార్థులు విద్యా తో పాటు క్రీడల్లో రాణించాలని, తల్లితండ్రులు సైతం క్రీడల వైపు ప్రోత్సాహం చాలని కొండ విజయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లితండ్రులు హరి తో పాటు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంగోల్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు విక్రయించాలి
- డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ - మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి





**తాండూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పౌర సరఫరాల సంస్థ డిసిఎంఎస్ తాండూర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి లు రైతులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు మండలం చెంగోలు గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరు కూడ ఉపయోగించుకోవాలని సూచించారు. వడ్లను నిబంధనాల ప్రకారం తీసుకువచ్చి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు సహకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజులలో గానే డబ్బులు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు సన్న ఒడ్లు పండించిన రైతులకు 500 బోనస్ అదనంగా చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరు కూడా దళారుల వైపు పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే శ్రీనివాస్ అజ్మత్ అలీ, బాగువాన్ ఖరీమ్,మాజీ ఎంపిటిసి రత్నమాల,నర్సి రెడ్డి, డిసిఎంఎస్ తాండూరు శాఖ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

# కలహాలొద్దు... ఐక్యమత్యంతో ముందుకు సాగుదాం

- మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి - నీలం మధు ముదిరాజ్





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (ఏప్రిల్ 26) :** "మత్స్యకారుల సభ్యత్వాల విషయంలో ఎవరికీ అన్యాయం జరగకుండా, కలహాలు లేకుండా ఐక్యమత్యంతో ముందుకు సాగాలి" అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి శనివారం కాంగ్రెస్ నేతలు, మత్స్యకార సంఘాల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారిని హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వివిధ ముదిరాజ్ సంఘాల నేతలు పాల్గొన్నారు. మత్స్యకారుల బీసీ-డి నుంచి బీసీ-ఎ వర్గీకరణ, రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక ప్రయోజనాల అంశాలను చర్చించారు. మత్స్యకార సంఘాలకు సంబంధించిన సభ్యత్వాల సమస్యలను పరిష్కరించేలా దృష్టి సారించాలని కోరారు. వేం నరేందర్ రెడ్డి ఈ అంశంపై సానుకూలంగా స్పందించి, త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

జీవోఎంఎస్ 98/1964 %ష్ట్రలివీబిజీఖిరీ పరిష్కారం

నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ, మత్స్యకారుల సభ్యత్వాల విషయంలో ఎదురవుతున్న వివాదాలకు జీవో ఎంఎస్ 98/1964 ప్రకారం పరిష్కారం ఉందని చెప్పారు. ఈ జీవో ప్రకారం ముందుకు సాగితే సమస్యలన్నీ చక్కగా పరిష్కరించుకోవచ్చన్నారు. సభ్యత్వ నమోదు విషయంలో చిన్నచిన్న సామాజిక విభేదాలు ఉన్నప్పటికీ, అవి పెద్ద సమస్యలుగా మారకుండ నడచుకోవాలని పిలుపునిచ్చారు. "ఒకరిపై ఒకరు అభ్యంతరాలు పెట్టుకోకుండా, ఐక్యంగా ముందుకు సాగితేనే అందరికీ న్యాయం జరుగుతుంది" అని పేర్కొన్నారు.

**ఫైవ్ మెన్ కమిటీపై విశ్వాసం :** హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పడిన ఫైవ్ మెన్ కమిటీ ద్వారా న్యాయమైన పరిష్కారం లభిస్తుందని నీలం మధు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కమిటీ ముందు సభ్యత్వ సంబంధిత వివాదాలపై నిర్భయంగా తమ వాదన వినిపించాలని మత్స్యకారులను కోరారు. ప్రతి ఒక్కరూ అభిప్రాయ భేదాలను పక్కనపెట్టి, ఐక్యంగా తమ హక్కుల కోసం పోరాడాలి. కలహాలతో మత్స్యకార వర్గం బలహీనపడుతుంది. ఐక్యంగా ఉంటేనే రాజకీయ, ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుంది" అని చెప్పారు.

**రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని నీలం మధు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మత్స్యకారుల పట్ల న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే లక్ష్యంగా పని జరుగుతోందన్నారు. త్వరలో అన్ని మత్స్యకార సంఘాల నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తాము" అని నీలం మధు స్పష్టం చేశారు.

**ఐక్యతే అభివృద్ధికి మార్గం :** "ఒక్కసారిగా మన సమస్యలపై ప్రభుత్వానికి వినిపించేలా మనం ఐక్యంగా విన్నపం చేయాలి. మనకు మనమే చిచ్చు పెట్టుకుంటే లాభం ఉండదు. ఐక్యతే మన అభివృద్ధికి మార్గం. ప్రతి ఒక్కరు సంయమనం పాటించి, ఇతరులను గౌరవించి, సభ్యత్వాల సమస్య పరిష్కారానికి సహకరించాలి" అని నీలం మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి నారాయణ, చొప్పరి శంకర్, డీఎల్ పాండు, నీలకంఠం, ప్రభాకర్, గుండ్లపల్లి శ్రీనివాస్, బలరామ్, రమేష్, మద్దెల సంతోష్, గొడుగు శ్రీను, సురేందర్, లక్ష్మణ్, యాదగిరి, శివ, సుంకరబోయిన మహేష్, సతీష్, అశోక్, మాణిక్యరావు, నారబోయిన శ్రీనివాస్, రాములు తదితర ముదిరాజ్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

- ఉగ్రమూకల దుశ్చర్యను తీవ్రంగా ఖండించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** జమ్మూకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని,ఉగ్రదాడి అమానుషం అని, జరిగిన సంఘటన చాలా బాధ కలిగించినది అని,ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ,ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు,మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని,ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నాను, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. సామాన్యులను, మిలట్రీ అధికారులను,సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. అమాయక పౌరులపై,ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గాంధీ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని,క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని పిఎసి చైర్మన్ గాంధీ కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమాయక ప్రజల ప్రాణాలను తీసిన ఉగ్రవాదాన్ని అణచివేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్



**తాండూర్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండూరు పట్టణంలో సిపిఐ నాయకుడు ఎం వెంకటేష్ అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ మాట్లాడుతూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడిన ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అనచి వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ సరిహద్దు ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్ కు దేశ నలుమూలల నుండి వేసవి కాలంలో టూరిస్టులు అధిక సంఖ్యలో వెలుతారని చెప్పారు. ఇలాంటి ప్రాంతాలలో పోలీసు బలగాలను అత్యధికంగా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జమ్మూ కాశ్మీర్లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ తీర్మానించమన్నారు. అలాగే సిపిఐ పార్టీని మరింత పటిష్టపరిచేందుకుగాను సభ్యత నమోదు కార్యక్రమం పై సమీక్షించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు ఫిర్ హహ్మద్, వెంకటేష్ సురేష్, చంద్రయ్య,మునీర్,జహీర్, నసీమా బేగం, జగదాంబ, రాజు, మహమూద్, తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన. పాపిరెడ్డి నగర్, పాపిరెడ్డి నగర్ సబ్వేషన్ రోడ్డు, రాజీవ్ గృహకల్ప, మస్జిద్ బండలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి దీక్షుచిగా మారిందన్నారు. అనంతరం మస్జిద్బండలో ఎమ్మెల్యే తో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీల్లో, కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పాపిరెడ్డినగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేష్వర్లు,వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు లింగరెడ్డి, బస్వయ్య, కోదండరాం, పద్మారావు, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య, ప్రభాకర్ రెడ్డి, శేఖర్, సుధాకర్ రెడ్డి, రవీందర్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్,మేడ్చల్ రాము,శశాంక్, కుటుంబరావు,పవన్, శాంతరావు, రవి, నయీమ్, చిన్న,దానయ్య,రాజు, కుమార్, మహిళా నాయకురాళ్లు కుమారి, సుధారాణి, లక్ష్మి, రోజరాణి, జయ, గౌసియా, ఫాతిమ, జయమ్మ, లక్ష్మి,వెంకటమ్మ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన జిహెచ్‌ఎంసి

- అక్రమ నిర్మాణాల కూల్చివేతలు మూన్నాళ్ళ ముచ్చటేనా?
- గతంలోనూ కూల్చివేతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే మళ్లీ ప్రత్యక్షం
- గతం మళ్లీ పునరావృతం అవుతుందా అంటూ పలువురి అనుమానం?



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి కుంట్లూరు రోడ్డు నుండి మదర్ డైరీ వరకు రోడ్డుకు ఇరువైపులా రోడ్డును ఆక్రమించుకొని రేకుల షెడ్లు, డబ్బాలు,తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వాహనదారులు బాటసారులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా జలిపించారు. శనివారం పోలీసుల బందోబస్తు మధ్య జెసిబిల సాయంతో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసుకున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. పలుమార్లు అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని వారికి విజ్ఞప్తి చేయడం జరిగిందని, అయినా వారు పట్టించుకోకపోవడంతో కూల్చివేతలు ప్రారంభించామని జిహెచ్ఎంసి సిబ్బంది తెలిపారు. కాగా గతంలోనూ పలుమార్లు జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే తిరిగి అదే స్థానంలో అక్రమ నిర్మాణాలు ప్రత్యక్షం అయ్యాయని, ఇప్పుడు చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు మూన్నాళ్ళ ముచ్చటగా మిగిలి పోనున్నాయా అనే సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేతలు చేపట్టడం,తిరిగి అక్రమ నిర్మాణాలు ప్రత్యక్షం కావడం శర మామూలుగా జరుగుతూనే ఉందని, అధికారులు అలాగే కూల్చి వేస్తారు మేము ఇలాగే మళ్లీ ఏర్పాటు చేసుకుంటాం అనే ధోరణిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, కూల్చివేసిన అక్రమ నిర్మాణాలను భవిష్యత్తులో తిరిగి చేపట్టకుండా జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఓ టౌన్ ప్లానింగ్ అధికారి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలకు కూల్చివేతలు నేటితో ముగిసి పోలేదని, మదర్ డైరీ సమీపంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను త్వరలో కూల్చివేస్తామని,కూల్చివేతల ప్రక్రియ ప్రతి శనివారం చేపడతామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలకు శుభం కార్డు పడుతుందా,లేక మళ్లీ పునరావృతం అవుతుందా అనేది వేచి చూడాలి మరి.



# భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

- పారదర్శకత, జవాబుదారితనమే లక్ష్యం
- కలెక్టర్ క్రాంతి వల్లూరు





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (ఏప్రిల్ 26) :** రైతులకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పిలుపునిచ్చారు. పటాన్ చెరు మండలం అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రపురం ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్ పూర్ మండలంలోని బాలాజీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన భూభారతి అవగాహన సదస్సుల్లో ఆమె పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, అనంతరం భూభారతి చట్టం, మార్గదర్శకాలపై వీడియో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి (భూమి హక్కుల చట్టం-2025) ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. పారదర్శకత, జవాబుదారితనం ఈ చట్టం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. గతంలో భూసంబంధిత సమస్యలు ఎదురైన రైతుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. భూభారతి చట్టం జనవరిలో గెజిట్ రూపంలో వెలువడిందని, ఏప్రిల్ 14న పూర్తి స్థాయిలో అమల్లోకి తెచ్చారని చెప్పారు. ఇది రైతులకు, ప్రజలకు అత్యంత ఉపయోగకరమని పేర్కొన్నారు. భూమి రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, సాదా బైనామా, పౌతి వంటి అంశాలను సులభతరం చేసేందుకు భూభారతి చట్టం రూపొందించామని చెప్పారు. ధరణి వ్యవస్థలో వచ్చిన లోపాలను దృష్టిలో పెట్టుకుని భూభారతి చట్టాన్ని రూపొందించినట్లు వివరించారు. భూభారతిలో మూడు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉండటంతో రైతులు న్యాయపరమైన రక్షణ పొందగలరన్నారు. జిల్లా స్థాయిలో లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయసహాయాన్ని కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ చట్టం గురించి ప్రతి ఒక్క రైతు, ప్రజా ప్రతినిధి తమ తమ గ్రామాల్లో అవగాహన పెంచాలని సూచించారు. రైతుల హక్కులు మరింత బలపడేలా భూభారతి చట్టం దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, మండల తహశీల్దార్, కార్పొరేటర్‌లు రైతు సంఘ నాయకులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హై స్కూల్ పూర్వ విద్యార్థులకు ఘనంగా సన్మానం

మల్లాపూర్ ఏప్రిల్ 26,ప్రజాజ్యోతి:
మండలంలోని కొత్త ధామ్ రాజ్ పల్లి కేరళ హై స్కూల్ లో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి ఇంటర్ లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన పూర్వ విద్యార్థులకు కేరళ హై



స్కూల్ ప్రిన్సిపాల్ సీబీ అనిల్ సింగ్,కరస్పాండెంట్ సీనా లు ఘనంగా సన్మానించారు.కేరళ హై స్కూల్ లో విద్యాభ్యాసం చేసిన కాటిపల్లి సాహిత్య రెడ్డి ఎంపీసీ విభాగంలో 992 మార్కులతో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయి లో ర్యాంకు అలాగే మామిడాల.రవళి 990 మార్కులు సాధించారాని,ఇంటర్ మొదటి సంవత్సరం లో మామిడల లిఖిత ఎంపీసీ విభాగంలో 463 మార్కులు సాధించడం అభినందనీయమన్నారు.ఉన్నత ప్రతిభ కనబరిచి,మంచి మార్కులు సాధించి,పూర్వ పాఠశాలలకు మంచి పేరు సాధించిన విద్యార్థులకు సన్మానించడం సంతోషకరంగా ఉందని అనిల్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో డ్రెసులు కుట్టే బాధ్యతలు మహిళా సంఘాలకే ఇవ్వడం ఆనంద దాయకం

### జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్

జగిత్యాల ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు పలు సంక్షేమ పథకాలు అందిస్తు వారి



అభివృద్ధి కి బాటలు వేయడం జరుగుతుందని జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు ఆర్.టి. సి. బస్సులు ఇవ్వడం, సోలార్ ప్లాంట్ల ఏర్పటు, వివిధ ఆదాయభివృద్ధి కార్యక్రమాలు చెపట్టేలా బ్యాంక్ లింకేజి రుణాలు అందివ్వడం జరుగుతుందని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్ చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యతలు మహిళా సంఘాలకే ఇచ్చి వారిని ఆర్థికంగా ఎదిగేలా చేయడం జరుగుతుందని, ప్రతి విద్యార్థి కొలతలు తీసుకొని, వారికి జత సరిపడేలా కుట్టి ఇవ్వాలని సంఘాల సభ్యులకు వారు సూచించారు.మండల ఎపియం వి. గంగాధర్,సి. సి.లు, పి. గంగారం, బి. రవీందర్, బి. మరియా, పి. విద్యాసాగర్, జి. శ్రీనివాస్, రూరల్, అర్బన్ మండలాల సమాఖ్య అధ్యక్షురాల్లు మారు. సత్తవ్వ, దేశవేని. గంగజాల, అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు, వి.ఓ. ఏ. లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

### వాస్తవాలనుతెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం జగిత్యాల డీఎస్పీ రఘు చందర్

జగిత్యాల క్రైం,ఏప్రిల్26, ప్రజాజ్యోతి




సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిఎస్పీ రఘు చందర్ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. కొందరు ఇతర దేశాలలో ఉంటూ సోషల్ మీడియాలో ఏం చేసినా తమకేం కాదన్న ధీమాతో సోషల్ మీడియాలో విద్వేషపూరిత పోస్టులు పెడుతున్నారని.. అలాంటి వారిపైనా కేసులు నమోదు చేసి లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి పాస్ పోర్టులు, వీసాలను కూడా రద్దు చేయించొచ్చని చెప్పారు. ఇప్పటికే ఇలాంటి పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానలు , సందేహాలు ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా %డ% ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

# రైతుల మేలుకోసమే 'భూభారతి' చట్టం

### - భవిష్యత్తులో ఆధార్ కార్డులాగే భూమికి భూ దార్ కార్డు
### - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మల్లాపూర్ ఏప్రిల్ 26,ప్రజాజ్యోతి:




ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం "భూ భారతి - కొత్త ఆర్ఓఆర్" చట్టంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు..హరాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు.పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు,భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునేహా అవకాశం ఉందని తెలిపారు.వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు.భూముల రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉ



ంటుందన్నారు.భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉ ండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలోహమెట్ పల్లి రెవెన్యూ డివిజన్ అధికారిహశ్రీనివాస్, మల్లాపూర్ తహసీల్దార్ వీర్ సింగ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత-నర్సయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం,బద్ధం రాధా-సుధాకర్, బండారి రమేష్,సిర్పూర్ మాజీ సర్పంచ్ బాపురెడ్డి,మరిపల్లి మల్లయ్య,చింతకుంట సంజీవ్,కోటగిరి ఆనంద్ గౌడ్,జెటోత్ రాజేష్,రైతులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిని నిరసిస్తూ బంద్

### మానవహారం, బైక్ ర్యాలీ

చొప్పదండి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):
జమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో బంద్ పాటిస్తూ



ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించి పట్టణ వీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, ముద్దం తిరుపతిగౌడ్,ముద్దసాని రంగన్న, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, ఈర్ల స్వామి, పత్తిపాక నరేష్, చిలుక సంజీవ్, చుప్ప శ్రీనివాస్, పెద్ది రాజేందర్, చిలుముల స్వప్న, గుంటి స్వరూప, గర్శకుర్తి సునీత, గడమల్ల గంగారం, దొంగరి రమేష్, గన్ను సంతోష్ రెడ్డి, నల్లాల అఖిల్, కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్, మరం శ్రీనివాస్, పాలూరి ప్రసాద్,పెద్ది శ్రీనివాస్, పిట్టల వెంకటేష్, జహంగీర్, రజాక్, చికట్ల గంగరాజు, అజయ్ బాబు, గంగరాజు, రాజేష్, నూనె చందు, రాజశేఖర్, శ్రీనివాస్, రాజేందర్, మచ్చ రమేష్, సంతోష్, కాంగ్రెస్ మండల నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చొప్పదండి బంద్ విజయవంతం

చొప్పదండి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):
కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో హిందువులపై ఉగ్రవాదుల



దాడిని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలోహశనివారం చేపట్టిన చొప్పదండి బంద్ విజయవంతం అయ్యింది. చొప్పదండి పట్టణ పుర వీధుల గుండా జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బంద్ కు పట్టణ ప్రజలు, వాణిజ్య వ్యాపార సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు యువజన సంఘాల సంఘీభావంతో స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస సుదర్శన్ మాట్లాడుతూ హిందువులపై ఇలాంటి దాడులు మళ్ళీ జరగకుండా ఉండాలంటే దేశ విచ్ఛిన్నకర శక్తుల నుండి కాపాడుకునేందుకు అందరం సంఘటితమైఉండాలని అన్నారు. దేశం నుండి తరిమి కొట్టేందుకు అందరం కంకణ బద్ధులై ఉండాలని, ఉగ్రమూకల దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్




నాయకులు, చొప్పదండి వ్యాపార వాణిజ్య సంస్థల నిర్వాహకులు, పట్టణ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఆగ్రహించిన రైతన్నలు లారీలు లేక కొనుగోలు కేంద్రాల్లో అలాసత్వం

కోనరావుపేట: ఏప్రిల్.26(ప్రజా జ్యోతి)రైతును రారాజుగా చేస్తామన్న ప్రభుత్వాలే దాన్యం కొనుగోలు కేంద్రాలలో జాప్యం చేస్తూ రైతులను నిండా ముంచుతున్నారంటూ రోడ్డు ఎక్కిన రైతన్నలు మండలంలోని అజ్మీర్ తండాలో రైతన్నలు ధాన్యం బస్తాలు రోడ్డుపై పోసి నిప్పు పెట్టి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించి రాష్ట్రరోకో చేశారు సమాచారం తెలుసుకున్న కొనరావుపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో సంప్రదింపులు జరిపి శాంతింప చేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్ల ముందే అకాల వర్షాలకు తడిసి ముద్ద అవ్వడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్న దాన్యం తరలించడానికి లారీలు లేకపోవడంతో దార్యం రాశులు కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు



## చలిగల్ లో గౌడ సంఘ భవనాన్ని ప్రారంభించి కాటామయ్య రక్షణ కీట్లు అందచేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:
జగిత్యాల రూరల్ మండలం చల్గల్ గ్రామంలో డి ఏం ఆఫ్ టి నిధులు 4 లక్షలతో గౌడ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి,ఈత మొక్కలు నాటిన








జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో చల్ గల్ గ్రామానికి చెందిన 45 మంది కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత, సి ఐ సర్వేశ్వర రావ్,ఎస్ ఐ రాజేందర్, ఏ ఈ రాజా మల్లయ్య,మాజీ ఏఎంసీ చైర్మన్ లు కొలుమూరి దామోదర్ రావు, నక్కల రాధా రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి,సంఘం అధ్యక్షులు అబ్బూరి మల్లేశం,సీనియర్ నాయకులు బాల ముకుందం ,గడ్డంనారాయణరెడ్డి, పెండెం రాములు ,గడ్డం గంగారెడ్డి,పులిశెట్టి శ్రీనివాస్, పుదరి శ్రీనివాస్,పోచమల్లు గౌడ్,తిరుపతి,మహేష్,వెంకటేష్, భీమ్,యల మహేష్,వేణు,రంజిత్,వినోద్,కిషోర్,రాజేష్,రాజు,శరత్ రావు, ములసపు మహేష్,గిరి, రవి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డిపిఓ మధుసూదన్ కి వినతి పత్రం

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :
ఈనెల 24 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వేసవి సెలవులలో విద్యార్థిని విద్యార్థులకు వేసవి సెలవులు ఇవ్వడం వలన విద్యార్థులందరూ వారి వారి గ్రామాల్లోకి రావడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు కుటుంబ పోషణ



కోసం ఉదయమే పనులకు వెళ్ళటం వలన విద్యార్థిని విద్యార్థులు స్నేహితులతో కలిసి కెనాల్, చెరువులు, కుంటలు గంగానదులకు దగ్గరికి ఈతకు వెళ్లి తెలిసి తేలిక ప్రాణాలకు ఇబ్బంది చేసుకునే అవకాశం ఉంది, అందువలన ఆ కుటుంబంలో తల్లిదండ్రులకు పిల్లలు బాధలు ఏర్పరిచే అవకాశం ఉంది అలాంటి సంఘటనలు జరగక ముందే ప్రభుత్వం అధికారులు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామం లో పంచాయతీ కార్యదర్శులకు విద్యార్థిని విద్యార్థులు కెనాల్, చెరువు, కుంటలు, గంగానదుల దగ్గరికి వెళ్లొద్దని ఉదయం సాయంత్రం మైకుల ద్వారా ప్రచారం చేస్తూ వాటి దగ్గర హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయగలరని మానవ దృక్పథంతో ఈ కార్యక్రమం స్కూల్ ప్రారంభమయ్యే వరకు చేయగలరని డిపిఓ మధుసూదన్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్ గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు, బీసీ నాయకులు కురుమ దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :
పట్టణంలోని శనివారం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నివాసములో కాశ్మీర్ పహల్ గావ్ లో భారతీయ పౌరులపై ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలకు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో ప్రజలపై ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మతోన్మాదులు పర్యాటకులను కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశంపై సంఘీభావం ప్రకటించడం పట్ల భారతదేశం శాంతి యుత వాతావరణంలో ప్రజలను. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను గుర్తించి కఠినంగా శిక్షించి మరొక సారి ఇలాంటి దాడులు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతిచెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ ఫిషర్మేర్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రుత్త నారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ అందె మారుతి బాపూజీ,ఇబ్రహీపట్నం యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నల్లూరి సాగర్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ జాఫర్, బైండ్ల శ్రీకాంత్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్ గౌడ్,తోగిటి నాగరాజ్, మొగలి రాజేందర్,కోరే రాజ్ కుమార్, చౌదరి తదిరితలు పాల్గొన్నారూ



## అంగన్వాడి చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య,సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం

ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.

కల్లూరుఏప్రిల్26(ప్రజా జ్యోతి ).
అంగన్వాడి చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య, సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం అని కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ 1,2 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఈసీసీ డే కార్యక్రమంలో సంధ్యారాణి



మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల శారీరక , సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ,మేధో వికాసం, సృజనాత్మకత, భాషాభివృద్ధి తదితర అంశాలతో పాటు సర్వతో ముఖాభివృద్ధి పై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. 2024 -25 విద్యా సంవత్సరం అంగన్వాడి కేంద్రానికి వచ్చే 3 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు అభివృద్ధిని పరిశీలించి, పర్యవేక్షించి ప్రగతి పత్రం రూపొందించి తల్లులకు అందజేశారు. తల్లుల సమావేశం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య,సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీ లక్ష్మి, విజయలక్ష్మి ఆయాలు కల్పన,సుజాత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ఇమ్మడి తోరణాన్ని బహుకరించిన డాక్టర్ ఇమ్మడి ప్రసాద్

సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి):
పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ కాకర్లపల్లి రోడ్ లో గల



శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రూ..55 వేల విలువగల తోరణం ను శనివారం ఇమ్మడి రంగారావు వారి కుమారుడు ప్రసాద్ స్వామి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల శ్రీనివాసరావు, దోసపాటి ప్రసాద్,భక్తులు ఉన్నారు.

## సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొడుగులు వితరణ

సత్తుపల్లి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):
సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణం లోని రోడ్డు పక్కన పేద దినసరి వ్యాపారస్తులకు 5 స్టాండ్ గొడుగులు అందించారు. వీరు చుట్టుపక్కల గ్రామాల నుంచి సైకిల్ పై రోడ్డు పక్కన పళ్ళు అమ్ముకునే పేదవారు, ఎండలో ఇస్త్రీ బండి వేసుకునే వారు, యాక్సిడెంట్ అయ్యి పని చేసుకోలేని పరిస్థితిలో రోడ్డు పక్కన కొబ్బరిబండాలు అమ్ముకునే వ్యక్తికి, వ్యాపారస్తులు అయినప్పటికీ గొడుగు కొనుక్కోలేని పరిస్థితిలో ఎండాకాలం అవడం వల్ల ఎండకు ఇబ్బంది పడుతున్న వారి పరిస్థితి గమనించి సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి ఐదుగురికి స్టాండ్ గొడుగులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా తమకు గొడుగులు లు అందజేసిన సుధారాణికి దినసరి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## విడో పెన్షన్ ఆర్డర్స్ అందించిన జియం

ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పని చేసిన మాజీ ఉద్యోగి యండి. తాజుద్దీన్ భార్యలకు శనివారం ఏరియా జియం వీసం. కృష్ణయ్య విడో పెన్షన్ ఆర్డర్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ తాజుద్దీన్ కు ఇద్దరు భార్యలు



కావడంతో వితంతువు పెన్షన్ కోర్టుకు వెళ్లడంతో వారికీ సంబందించిన వితంతు పెన్షన్ మంజూరు కాలేదన్నారు. ఏరియా మేనేజ్మెంట్ ప్రత్యేక శ్రద్ధ వహించి 30 సంవత్సరాల క్రితానికి సంబంధించిన పెన్షన్ వివరాలను అందిస్తూ రీజినల్ కమిషనర్ సీయంపియఫ్ విభాగం వారితో సంప్రదించి తాజుద్దీన్ భార్యలైన యాకూబ్ బి, కారిమునిసా బేగం లకు రావాల్సిన పెన్షన్ ఆర్డర్లు మంజూరు చేపించడం జరిగిందన్నారు. అనంతరం రెగ్యులర్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి సంబంధించిన పెన్షన్, సియంపిఎఫ్ వివరాలను సకాలంలో అందించడంతో సీయంపిఎఫ్ క్లెయిమ్ సకాలంలో రావడంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, గుర్తింపు సంఘ జనరల్ సెక్రటరీ లచ్చిరం, ప్రాతినిధ్య సంఘ నేత జి.యాదగిరి, క్లర్క్ అపర్ణ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవిలో గాలి దుమ్ములు కు తెగిపోయే విద్యుత్ లైన్లు , విరిగిపోయే పోల్స్ తక్షణమే పునరుద్దించుటకు, చేపట్టవలసిన పనులపై సమీక్ష

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లాలో వివిధ మండలాలలో చేపట్టిన విద్యుత్ లైన్ల నిర్మాణ పనులు పురోగతిపై, గాలి దుమ్ములు సంభవించినప్పుడు విద్యుత్తు సరఫరా అంతరాయాలకు తక్షణమే స్పందించి పునరుద్దించుటకు, నిన్న రాత్రి పొద్దుపోయే వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అకౌంట్స్ ఆఫీసర్స్ లతో ఇనుగుర్తి శ్రీనివాసాచారి, సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ "సమ్మర్ యాక్షన్ ప్లాన్ " పై విస్తృత సమీక్ష చేసి మార్గదర్శకాలను నిర్దేశించడం జరిగింది. ముఖ్యముగా వేసవి కాలం దృష్ట్యా గాలి దుమ్ములు సంభవించినప్పుడు విద్యుత్ సరఫరా లో జరిగే అంతరాయాలకు తక్షణమే స్పందించి పునరుద్దించుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. సిబ్బంది నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశించడం మరియు కావాల్సిన సామానులు, రవాణా నిరంతరం సిద్ధంగా ఉండేలా ప్రణాళిక చేయడం జరిగింది. వీటికి తోడుగా, ప్రత్యేక "ఎమర్జెన్సీ రిస్టోరేషన్ టీమ్లను" కూడా సిద్ధంగా ఉండేలా చర్యలు



తీసుకున్నారు. వ్యవసాయ భూములలో పంటలు అయిపోయినాయి, లైన్లు వేయుటకు అనుకూలమైన కాలం, కాబట్టి, వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ కోసం ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తు దారులందరకు లైన్లు మరియు ట్రాన్స్ఫార్మర్లు వేగవంతముగా నెలకొల్పి మే నెల ఆఖరుకు , ఖరీఫ్ పంట తొలకరి సమయాని కల్లా సర్వీస్లు అందేలా ప్రణాళిక చేశారు. అంతేగాక , ఇంతవరకు. పంటలు సాగు బడి లో ఉండడంతో పెండింగ్ లో ఉన్న వివిధ లైన్లను, ఇప్పుడు యుద్ధ ప్రతిపాదికన కొనసాగించాలని, వర్షాకాలంలోపు నిర్మాణము పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో డి ఇ లు, శ్రీయుతులు నంబూరి రామారావు,ఖమ్మం టౌన్, సిహెచ్ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్, యల్ .రాములు, సత్తుపల్లి, డి ఈ టెక్నికల్, చిన్న బాబురావు, డిఇ కన్స్ట్రక్షన్ హీరాలాల్, డి ఇ, ట్రాన్స్ఫార్మర్స్ బద్రుపవార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీస్ శ్రీధర్ గార్లు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే..

హాజరైన మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
స్థానిక మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే ఈరోజు






మమత క్యాంపస్ నందు జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు,కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ పీవీ నందకుమార్ రెడ్డి గారు,పువ్వాడ నాగేశ్వరరావు గారు హాజరయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మమత వైద్య సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సులర్ పీవీ నంద కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి ఎంతో మంది వైద్య విద్యార్థులను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్,జయశ్రీ గార్ల కుమారుడు నరేన్ రాజ్ ఈరోజు గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే లో 360 మంది వైద్య విద్యార్థులు 190 మంది దంత విద్యార్థులు 100 మంది నర్సింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్లు పువ్వాడ నయన్ రాజ్,నరేన్ రాజ్, ప్రిన్సిపాల్స్ అనురాధ, వెంకటేశ్వర రావు,కృష్ణ వైష్ణవి పాల్గొన్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల నిర్వహణ

ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి హై స్కూల్ లో వేసవి సెలవుల్లో భాగంగా 7, 8, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు పూర్తి ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించనున్నట్లు ఏరియా జియం వీసం. కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇల్లందు సింగరేణి కాలరీస్ ఏయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28వ తేదీ నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణను స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఇల్లందు ఏరియా సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ను సంప్రదించాలన్నారు.



## ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :
కాశ్మీర్ లోని పహేల్గాం లో హిందువులపై ఉగ్రవాదులు జరిపినటువంటి దాడిని ఖండిస్తూ శనివారం కొత్తగూడెంలో భారీ ఎత్తున హిందూ సమాజం ఓల్డ్ డిపో నుంచి ర్యాలీ మొదలుకొని గణేష్ టెంపుల్, రైతు బజార్, సూపర్ బజార్ వద్ద మానవహారం నిర్వహించి, బస్టాండ్





మీదుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ,ముక్త కంఠం నినదిస్తూ ప్లకార్డుల తో పెద్ద బజారు చిన్న బజారు వ్యాపారస్తులు , యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2నిమిశాలు మౌనం పాటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాదులపై, పాకిస్థాన్ దేశ ప్రభుత్వం పై అంతర్జాతీయ స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని రాస్తా రోఖో ధర్నా చేశారు. గత రెండు రోజులను నుండి బీజేపి, విశ్వహిందూ పరిషత్,భజరంగ్ ధల్, హిందు స్వచ్ఛంద సేవ సంఘాలు, కాంగ్రెస్, బి ఆర్ స్ పార్టీలు, ముస్లిం సంఘాలు మత పెద్దలు పాల్గొని నివాళ్ళు అర్పించారు.

## సిపిఐ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా మారెడ్డి శివాజీ

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా మా రెడ్డి



శివాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎస్ వి ఎస్ నాయుడు అధ్యక్షతన జరిగిన పట్టణ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశంలో ఈ ఎన్నిక చోటుచేసుకుంది. ఏఐటీయూసీ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా కంభం మెట్టు శ్రీనివాస్, ఏఐవైఎఫ్ పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా గుంజా రామారావు, మహిళా సమాఖ్య పట్టణ తాత్కాలిక కన్వీనర్ గా బైరు వరలక్ష్మిని కూడా పట్టణ కమిటీ ఎన్నుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ మాట్లాడుతూ మే డే ను వాడ వాడల ఘనంగా నిర్వహించుకుందామని చెప్పారు. పార్టీ తాత్కాలిక కన్వీనర్లుగా ఎన్నికైన సభ్యులు చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని చెప్పారు. కార్మిక వర్గాన్ని ఏకం చేసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాధికారులకు వినతి పత్రాలు అందజేసి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని, యువజన నాయకత్వం కూడా చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాల్లో అగ్రభాగాన నిలవాలన్నారు. మహిళా సమాఖ్య ద్వారా మహిళల పట్ల జరుగుతున్నదాడులు, అగాయిత్యాలు, హింసలు, ఇబ్బందులపై నిరసన వ్యక్తం చేయాలని, అందరినీ సంఘటితపరచి కలిసికట్టుగా ముందుకు సాగాలని చెప్పారు. పార్టీపరంగా ఏ సమస్యలు ఎదురైనా జిల్లా నాయకత్వానికి వివరించి వారి సలహాలు సూచనలతో ముందుకు సాగుదాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీసాల భాస్కరరావు, ఏపూరి వెంకటేశ్వరరావు, మహేష్, త్రిమూర్తులు, వెంకన్న, శోభన్, సీతారామరాజు, వెంకటమ్మ, రమణమ్మ, జ్యోతి,అజీమ్, చంటి, వెంకట రావు, సతీష్ కుమార్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మదినిండా గులాబీ జెండా ఎగరాలి

తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుకునే సమయం ఆసన్నమైంది
కెసిఆర్ అంటేనే తెలంగాణ .. తెలంగాణ అంటేనే కెసిఆర్
మాజీ ప్రభుత్వ విప్.. రేగా కాంతారావు

కొత్తగూడెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :
బీఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు మాజీ ప్రభుత్వ విప్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు తెలంగాణతల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రేగా కాంతారావు మాట్లాడుతూ కేసీఆర్ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే కేసీఆర్. బీఆర్ఎస్ జెండా తెలంగాణకు అండా కేసీఆర్ ఒక్కరే అడుగుతో మొదలై ఏళ్లుగా ఎన్నో ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించి,



ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసి, ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం ప్రభంజనం సృష్టించారనీ అన్నారు. రేపు జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవం సభ ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనాలు సృష్టిస్తుంది. పల్లె జనం దండు కదులుతుంది. ప్రతి గుండె మదినిండా గులాబీ జెండా పట్టుకొని రజతోత్సవ మహాసభకు భారీగా తెలంగాణ ప్రజలు హాజరవుతున్నారని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చేయకుండా, పేదలకు సంక్షేమం జరగకుండా, ఇచ్చిన 420 హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ఎన్ని కక్షసాధింపులకు పాల్పడిన రాష్ట్రానికే కాదు చివరికి కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా కేసీఆర్ శ్రీరామరక్ష కానున్నారని అన్నారు.





కష్టకాలంలో పార్టీకి తోడుగా ఉంటె ప్రజల నష్టకాలంలో పార్టీ నీడగా ఉంటుంది. నాయకులకు, కార్యకర్తలకు లడ్డు తినిపించి పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్టార్ ఫ్రూట్ మొక్కని నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, గ్రంథాలయ మాజీ ఛైర్మెన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం ఇంచార్జి కర్నే మురళి భద్రాద్రి జిల్లా అన్ని మండలాల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమాన శ్రేణులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

ఇల్లందు, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :
ఇల్లందు ఏరియా సింగరేణి రన్స్ అండ్ గోల్స్ స్టేడియంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు లోపు వయసు కలిగిన పిల్లలకు ఈ నెల 29 నుంచి సాయంత్రం 5:30 గంటల నుంచి ఉచిత సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జియం వీసం. కృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు, పట్టణ విద్యార్థిని, విద్యార్థులు 18 సంవత్సరాలలోపు వయసు కల్గి ఆసక్తి ఉన్న వారు జియం కార్యాలయం పర్సనల్ విభాగంలోని సేవా సమితి నందు సంప్రదించాలని కోరారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో ఫుట్ బాల్ 25 మంది, బాస్కెట్ బాల్ 20 మందికి నిపుణులైన శిక్షకులచే కోచింగ్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపును అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# విద్యార్థులకు సన్మానం

చొప్పదండి, ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):



చొప్పదండి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రాణించారు.ద్వితీయ సంవత్సరంలో సంజన( 983/1000), ప్రణీత( 982/1000), హర్షిత(978/1000) లను కళాశాల మేనేజ్ మెంట్ సన్మానించింది. కళాశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ , డైరెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించితల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు పంతగాని అనిల్ కుమార్ , వెంగళ హరిప్రసాద్ లు పాల్గొన్నారు.

# కశ్మీర్‌లో ఉగ్రదాడిపై నిరసన

**ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో దేశానికి అండగా నిలబడదాం..!**

**తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గుదాస్**

టేకులపల్లి, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి:

కశ్మీరులో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ శనివారం తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ జగ్గుదాస్, ప్రధాన కార్యదర్శి బానోత్ లక్ష్మ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముష్కర ఉగ్రవాద దాడిలో అమాయక పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన వారు తెలిపారు. ఉగ్రవాదం నుండి దేశాన్ని రక్షించుకోవడం కోసం సింహగర్జన చేయడానికి అందరు సిద్ధం కావాలని భారత దేశ యువ పౌరులకు వారు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ దాడిని యావత్ భారత పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలని వారు అన్నారు. మరోమారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న వారికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు అన్ని మద్దతుగా నిలువాలని వారు కోరారు. ఉగ్రవాద నిర్మూలన ధ్యేయంగా ముందుకు సాగాలని వారు తెలిపారు. మనం దేశంలో జరిగే ఉగ్రవాద చర్యలకు పాల్పడేవారిని కూకటివేళ్లతో పెకిలించడానికి రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సహకరించాలని వారు కోరారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ దేవుని కోరుకుంటున్నామని తెలిపారు. అమరులకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ , ఉగ్రదాడి ని అంతం చేయుటకు దేశం మొత్తం ఐకమత్యంగా భవిష్యత్తు భావి తరాల మనుగడ ప్రశ్నర్థం లేకుండా భాధ్యతగా ప్రతి పౌరుడు భారత ప్రభుత్వము మన వంతు చేయవలసిన సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఉన్మాద ఉగ్రవాదులను చీల్చి చెండాడి నశింప చేయాలని అన్నారు. మానవత్వం ప్రణమిల్లాలి. ఉగ్రవాదులను తరిమెందుకు పోరాడదామని , దేశ సమైక్యతకు పాటుపడుదమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాలోత్ జగ్గుద్దాష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ లక్ష్మా పిలుపునిచ్చారు.



# కార్పొరేట్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'మేడే'ను జరుపుదాం

**వాడవాడలా 'మేడే' జెండా ఎగరాలి**

**కేంద్రం ఏనిర్ణయం స్వాగతిస్తుంది**

**మండలాల కౌన్సిల్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం , ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :

కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మారుస్తూ కార్పొరేట్ జపం వల్లిస్తున్న కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వాన్ని తట్టిలేపేవిధంగా మేడే ఉత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి కమ్మవారి కల్యాణమండపంలో





జరిగిన కొత్తగూడెం టౌన్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల సిపిఐ కౌన్సిల్ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాలకులెవరైనా కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలనా సాగిస్తున్నారని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగుల హక్కులను వాడా పారిశ్రామిక, కార్పొరేట్ల కోసం నిర్వీర్యం చేస్తున్నారని, దేశ సంపదను సృష్టిస్తున్న కర్మవర్గ చట్టాల అమలు కోసం ఎర్ర జెండాను చేతబట్టుకొని పోరాడాలన్నారు. ఐక్య పోరాటాలే సమస్యలకు పరిష్కార మార్గమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ అల్లర్లకు తెరలేపుతోందని, మందబలంతో అడ్డగోలు చట్టాలను తీసుకువస్తున్నారని విమర్శించారు. పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జగిరినా ఉగ్రదాడి అమానవీయమని, దీని ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్న సిపిఐ స్వాగతిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో, బస్తీలో, కార్మిక క్షేత్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం మేడే వాల్ పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, మండలాల కార్యదర్శులు గుండెపిన్ని వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, బొర్రా కేశవరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరాస్వామి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, మాతంగి లింగయ్య, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాట గడ్డపై భారీ అగ్ని ప్రమాదం

**450 పేదల గుడిసెలు అగ్నికి ఆహుతి**

**బూడిదైనా నిత్యావసర సరుకులు వంట సామాగ్రి**

**సుమారు 30 గ్యాస్ సిలిండర్లు పేలి బూడిదైనా గుడిసెలు**

**అన్ని ప్రయత్నాలు విఫలం కావడంతో పిరికిపంద చర్యకు పాల్పడ్డారంటూ భూస్వాములపై సిపిఐ నాయకుల ఆరోపణలు**

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో ఇల్లు లేని నిరుపేదలందరూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారు. కుటుంబ సభ్యులందరూ కలసి ఇక్కడి నుండి తమ పనులకు వెళుతూ, పిల్లలను బడికి పంపిస్తూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ఇక్కడ ఎలాంటి కనీస సౌకర్యాలు లేకపోయినా సొంతింటి కల సాకారం చేసుకోవడమే లక్ష్యంగా మొక్కవోని ధైర్యంతో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిల తోడ్పాటుతో సుమారు 8 వేల గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారు. సుమారు రెండు సంవత్సరాలకు పైగా ఇక్కడే పేద ప్రజలు నివసిస్తూ తమ దైనందిన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శనివారం చోటు మధ్యాహ్నం సమయంలో చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదంతో సుమారు 450 గుడిసెలు దగ్ధం కాగా, గుడిసెల్లో ఉన్న నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, మంచాలు, బీరువాలు, అగ్నికి ఆహుతై బూడిద మిగిలింది. గుడిసెల్లో వంట చేసుకోవడానికి నిరుపేదలు కొందరు పెద్ద సిలిండర్లు మరికొందరు చిన్న సిలిండర్లు ఉపయోగిస్తున్నారు. అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు చెలరేగి గుడిసెల్లో పొగలు కమ్ముకున్నాయి, గుడిసెల్లో ఉన్న సుమారు 30 నుండి 40 గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో ఎఫ్



సెక్షన్ లో గల సుమారు 700 గుడిసెల్లో 450 గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సిలిండర్ల పేలుడు దాటికి భారీ శబ్దాలు రావడంతో పక్క గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో భయాందోళనతో బయటకి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అగ్ని ప్రమాదం మధ్యాహ్నం సమయంలో చోటు చేసుకోవడంతో చాలామంది నిరుపేదలు తమ పనుల నిమిత్తం బయటకు వెళ్లడంతో ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సకాలంలో పోలీసులు ఫైర్ స్టేషన్ సిబ్బంది స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ బి. కేశవులు మల్కాజ్గిరి చర్లపల్లి ప్రాంతాల నుండి అగ్నిమాపక వాహనాలను రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ భూ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలతో కలసి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిసెల్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా లేక యాదృచ్ఛికంగా జరిగిందా అనేది తేలాల్సి ఉందన్నారు. పోలీసులు ఇంటెలిజెన్స్







వర్గాలు లోతుగా అధ్యయనం చేసి ప్రమాద ఘటనకు గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఈ అగ్ని ప్రమాదంతో నిరుపేదల బతుకులు రోడ్డున పడ్డాయి అన్నారు. గతంలోనూ సింగరేణిలో ఇలాంటి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో సీఎం వైయస్సార్ తో మాట్లాడి పక్కా ఇండ్లు ఇప్పించడం జరిగిందని ఇప్పుడు కూడా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లామని గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ పక్క ఇండ్లు మంజూరు చేసి పట్టాలు ఇవ్వాలన్నారు, రెవెన్యూ అధికారులు స్పందించి అగ్ని ప్రమాదంలో నీడ కోల్పోయిన నిరుపేదలకు తక్షణ సాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదల గుడిసెలు అగ్నికి ఆహుతి కావడం పట్ల వారు కన్నీటి పర్వంతమయ్యారు. ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. భూ పోరాటం మొదలుపెట్టిన నాటి నుండి నేటి వరకు భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలను ఇక్కడ నుండి తరిమికొట్టేందుకు భూస్వాములు చేయని కుట్రలు,కుతంత్రాలు లేవన్నారు. అన్ని ప్రయత్నాలు విఫలం కావడంతో సమయం కోసం వేచి చూసి గుడిసెల్లో అగ్ని ప్రమాద కుట్రకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. ప్రభుత్వం పేదల పక్షాన ఉంటుందా లేక భూస్వాముల పక్షాన ఉంటుందో తేల్చుకోవాలన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించి గుడిసెలు వేసుకున్న పేదలకు న్యాయం చేయాలన్నారు.గుడిసెలు వేసుకున్న పేదలకు కనీస వసతులు కల్పించాలని ప్రభుత్వానికి, ఆర్డీవో, ఎమ్మార్వో లకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదన్నారు. మొన్న మంచినీటి కోసం బోర్ వేస్తే రాత్రికి రాత్రి పోలీసులు వచ్చి పనులను ఆపివేశారన్నారు. ప్రభుత్వం అధికారుల వైఫల్యంతోనే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. సర్వం కోల్పోయిన పేదలకు తక్షణమే ఐదు లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందించాలని అన్నారు. పోలీసులు మానవత్వంతో స్పందించి సకాలంలో చేరుకోవడంతో భారీ ప్రమాదం తప్పిందని పోలీసు వారికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు ప్రకృతి వైపరీత్యాల కింద 6 వేల రూపాయలు నష్టపరిహారం తో పాటు 10 కిలోల బియ్యం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, కేతరాజు నరసింహ, సైదులు,వట్టి నవనీత, కాటి అరుణ,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఇఎన్‌సి హరిరామ్ నివాసాలపై సోదాలు

మొదటిపేజీ తరువాయి..

సోదాలు చేపట్టారు. హరిరామ్ భార్య అనిత ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది. నీటిపారుదల శాఖలో అనిత డిప్యూటీ- ఇఇగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకంగా వ్యవహరించారు హరిరాం. కేందరం ఇచ్చిన నివేదిక రిపోర్ట్ ఆధారంగా ఎసిబి సోదాలు చేపట్టింది. రెండు రోజుల క్రితమే ప్రభుత్వానికి వేదిక ఇచ్చింది. నివేదికలో హరిరాంపై పలు కీలక అంశాలు ప్రస్తావించింది. కాలేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతి పాల్పడ్డట్లు-ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్ శాఖ మాజీ ఈఎన్సి హరీరాం భారీగా ఆస్తులు కూడ పెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. గజ్వేల్ లో 30 ఎకరాల్లో ఫామ్ హౌస్, హైదరాబాదులో లగ్జరీ ప్లాట్లు- గుర్తించింది ఏసీబీ.. గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం మార్క్యాక్ లో 30 నుంచి 100 ఎకరాల వరకు వ్యవసాయ భూమి ఆధారాలపై మర్కుక్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు నిర్వహించింది.

## సింధూజలాల నిలిపివేత నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

నీటి సరఫరా లేకపోవటంతో పాకిస్తాన్‌లోని చాలా ప్రాంతాల్లో కరువు పరిస్థితి ఏర్పడింది. తాగడానికి కూడా నీళ్లు లేకుండా అక్కడి జనం అల్లాడుతున్నారు. భారత్.. పాక్‌కు నీటి సరఫరా ఆపివేయటం, అక్కడి పరిస్థితులపై సోషల్ మీడియాలో ఫన్నీ మీమ్స్, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. పాకిస్తాన్‌కు చెందిన వారే ఈ మీమ్స్, వీడియోలు పోస్టు చేయటం గమనార్హం. వారిపై వారే సెటైర్లు వేసుకుంటూ ఉన్నారు. ఫైజన్ అనే పాకిస్తాన్ నెటిజన్.. నీటిని ఇవ్వాలంటూ చేతులు జోడించి వేడుకున్నాడు. చాలా మంది పాకిస్థానీలు తమ పరిస్థితిని కామెడీగా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. మరికొంతమంది మాత్రం బాధపడుతూ కామెంట్లు- చేస్తున్నారు. ఇండియా పాకిస్తాన్ మీద బాంబు వేస్తే.. ఇంతటితో గొడవ ముగుస్తుందని ఓ పాకిస్తానీ నెటిజన్ కామెంట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తానీల వీసాలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. సాధారణ వీసాల గడుపు రేపటితో తీరనుంది. మెడికల్ వీసాల గడువు 29 వరకు ఉంది. గడువు తేదీ కంటే ముందే పాకిస్తానీలు ఇండియా వదిలి వెళ్లిపోవాలని విదేశీ వ్యవహారాల శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తానీలు తమ దేశానికి క్యూలు కట్టారు. సరిహద్దు దగ్గర పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. కిలోమీటర్ల వరకు లైను ఉంది. అందరూ తమ తట్టా బుట్టా సర్దుకుని పాకిస్తాన్ వెళ్లిపోతున్నారు. భారత్ తీసుకున్న నిర్ణయంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## పహల్గామ్ దాడిపై నిష్పాక్షిక విచారణ జరగాలి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నటికీ రాజీపడబోం. ఎలాంటి ముప్పును ఎదుర్కోడానికైనా సంసిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అనంతరం సింధూ జలాల ఒప్పందం నిలిపివేత అంశాన్ని ప్రస్తావిస్తూ.. భారత్ ఇలా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం తగదు. ఈ చర్యతో యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని మేం కోరుకుంటున్నాం అంటూ భారత్‌ను నిందించే ప్రయత్నం చేశారు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీని వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫోర్స్' హస్తం ఉన్నట్లు- భద్రతా బలగాలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్‌కు భారత్ గట్టి షాకిచ్చింది. సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాక్ పౌరులు తక్షణమే దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటు పాక్ కూడా ప్రతిచర్యలు చేపట్టింది. భారత విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే భారత పాలకులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మాట్లాడారు.

## కర్రెగుట్టలో గర్జించిన తుపాకులు

**మొదటిపేజీ తరువాయి..**

శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని ప్రచారం సాగుతోంది. అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా



బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనసులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఉసురు పోలీసుస్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. అడవుల్లో వరుసగా ఐదో రోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. పక్కా సమాచారంతో మావోయిస్టుల కోసం భద్రతాబలగాలు విస్తృతంగా ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. గంజపర్తి, నంబి, పూజారికాంకేర్, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో వ్యాపించిన కర్రెగుట్ట అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. గల్గామ్ కొండపై జరిగిన ఐఈడీ పేలుడులో ఒక డీఆర్జీ జవాన్ గాయపడ్డాడు. నాలుగు వైమానిక దళ హెలికాప్టర్లతోనూ భద్రతా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. దీంతో కర్రెగుట్ట అడవుల సమీప గ్రామాల్లో అధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. రోజంతా కాల్పులు, బాంబు పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

# బీఆర్‌ఎస్ లేకపోతే తెలంగాణ లేదు

మొదటిపేజీ తరువాయి..

అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు- పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళ్ళు చెప్పిన పథకాలు ఇవ్వక పోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బె-ల్ట÷టెంది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇం-టె-స్ట్ పెరిగింది అని సె-టైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

# సీతారామ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణకు ఎక్కువ భాగం ఇవ్వాలని ట్రిబ్యునల్ ముందు వాదిస్తున్నామన్నారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా వర్కౌట్ చేస్తోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై బీఆర్‌ఎస్ మాట్లాడే తీరు ఖండిస్తున్నామన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రాజెక్ట్ మొదలుపెట్టామని.. బీఆర్‌ఎస్ తమకు పేరు వస్తుందని రీడిజైన్ చేసి... లక్షన్నర కోట్లకు పెంచారని అన్నారు. కాళేశ్వరం కట్టిన డబ్బు బీఆర్‌ఎస్ వాళ్ళ జేబులో నుంచి కట్టలేదన్నారు. తెలంగాణ ప్రజల భవిష్యత్ తాకట్టు- పెట్టి మరీ కట్టారని మండిపడ్డారు. వాళ్ళే కట్టారు.. వాళ్ల హయంలోనే కూలిందని అన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్ చూస్తే ఎంత దుర్మారం చేశారో అర్థం అవుతోందన్నారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్ట్‌లో



విషయాలు తెలంగాణ ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి నుంచి షిఫ్ట్ చేసి అన్యాయం చేశారని..ద్రోహం చేశారని మండిపడ్డారు. మేడిగడ్డనే కాదు.. సుందిళ్ళ, అన్నారం కూడా ప్రమాదంలో ఉందని ఎన్‌డీఎస్‌ఏ చెప్పిందని తెలిపారు. లక్ష కోట్లు- దోపిడి చేసిన వాళ్లకు ఎలాంటి శిక్ష వేయాలో ఆలోచించాలన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకు వెళ్తామని చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో దీనిపై సమీక్ష చేస్తామన్నారు. బీఆర్‌ఎస్ లాగా చిల్లర ఆలోచనలు తమకు ఉండవన్నారు. 'మీ సభ ఎప్పుడూ ఉందో ఎన్‌డీఎస్‌ఏకు ఏం తెలుసు. అబద్ధపు మాటలు ఆపండి. ఎన్‌డీఎస్‌ఏ సూచనలే మేము నమ్ముతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967